# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 57 | విశాఖపట్నం | 27-11-2025 గురువారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 57 | VISAKHAPATNAM | 27-11-2025 THURSDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-







## రాజ్యాంగం కంటే ఎవరూ

# గొప్ప కాదు: చంద్రబాబు



**అమరావతి, పతాకం న్యూస్:** అడ్డు అదుపూ లేకుండా సోషల్ మీడియాలో విచ్చలవిడితనం ఎక్కువైందని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజ హితం కోసం ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వాళ్లకు వ్యక్తిగత అజెండాలు సరికాదని తెలిపారు. అమరావతిలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ వ్యక్తిగత కక్షల కోసం పోరాడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మాక్ అసెంబ్లీలో ప్రతిపక్షం ప్రతిభ ఎంతో బాగుందని అభినందించారు. ప్రతిపక్షంగా గట్టిగా పోరాడి, తమ పాత్రను సమర్థంగా నిర్వర్తించిందని అన్నారు. మారుతున్న కాలానికనుగుణంగా 106 సార్లు రాజ్యాంగాన్ని మార్చుకున్నా, దాని స్వరూపం మాత్రం మారలేదని వెల్లడించారు. ఓటు హక్కు మనకు వజ్రాయుధం అని సీఎం అన్నారు. మన భవిష్యత్‌కు మనం రూపకల్పన చేసుకోవచ్చని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటిని ఆయుధంగా ఉపయోగించుకుంటే సంపద సృష్టి సుసాధ్యమని స్పష్టం చేశారు. మారుతున్న ప్రజల ఆహార అలవాట్లకు తగ్గట్టుగా వ్యవసాయంలో మార్పులు రావాలని అన్నారు. నాలెడ్జ్ ఎకనామీలో తెచ్చిన ఒకేఒక్క ఐటీ పాలసీ వల్ల తలసరి ఆదాయం పెరిగిందని గుర్తు చేసారు. వందల దేశాల్లో మన వాళ్లు ఉద్యోగాలు పొందుతున్నారని, విదేశీయుల కంటే తలసరి ఆదాయం అధికంగా పొందుతున్నారని వ్యాఖ్యానించారు. మగవారికంటే ఆడపిల్లలు ఇప్పుడు ఎక్కువ జీతం సంపాదిస్తున్నారన్నారు. ఆడపిల్లల్లో కూడా ధైర్యం ఉండాలని, ఎవరైనా అవహేళన మాట్లాడితే ఎదుర్కోవాలని చెప్పారు. ఆర్టీసీ కండర్లగానూ మహిళలకు అవకాశం కల్పించామని గుర్తు చేశారు. ఆకాశమే హద్దుగా ఆడపిల్లలు ఎదగాలని సీఎం సూచించారు.

భారతదేశ మనుగడ ఉన్నంతవరకూ అంబేద్కర్ అందరి గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రతీ పౌరిడికీ అర్థమయ్యేలా చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. రాజ్యాంగం అమలు చేసేవారు మంచివారు కాకుంటే దుష్ఫలితాలనిస్తుందని అంబేద్కర్ ఆనాడే చెప్పారని గుర్తు చేసారు. కొన్ని దేశాల్లో మహిళలకు, మరికొన్ని దేశాల్లో బలహీనవర్గాలకు ఓటు ఉండేది కాదు, ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన ఘనత భారత (తరువాయి 2వ పేజీలో)

## ఏపీలో దారుణంగా రైతుల

# పరిస్థితి: జగన్



**వైఎస్ఆర్ జిల్లా, పతాకం న్యూస్:** ఏపీలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని, కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని.. అరటి పంట రైతుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైందని వైసిపి అధినేత వైఎస్.జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పులివెందుల బ్రహ్మణపల్లిలో అరటి తోటలను పరిశీలించిన జగన్ రైతుల నుంచి పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ హయాంలో అరటి పంట టన్ను రూ.30 వేలకు పలికిందన్నారు. 3 లక్షల టన్నుల పంటను ఎక్స్‌పోర్ట్ చేశామని తెలిపారు. అరటి ఎక్స్‌పోర్ట్ కోసం అనంతపురం-ఢిల్లీ, తాడిపత్రి-ముంబైకి రైళ్లు నడిపామన్నారు. కేంద్రం నుంచి అవార్డులు తీసుకున్నాం.. కానీ, ఇప్పుడు ఆ ఊసే లేదు అని చెప్పారు. టన్ను రూ.2 వేలకు కూడా కొనేవాడు లేడు అని, పంట చెట్టు మీదే మాగిపోతోందన్నారు. నెంబర్ వన్‌లో ఉన్న రాష్ట్రం ఈ పరిస్థితికి ఎందుకు దిగజారింది? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేదని జగన్ విమర్శించారు. ఈ 17 నెలల కాలంలో 16 విపత్తులొచ్చాయి కానీ, రైతులకు కనీస సాయం కూడా అందలేదు అని తెలిపారు. (తరువాయి 2వ పేజీలో)

## బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర అల్పపీడనం



**అమరావతి, పతాకం న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రోజుల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక, హిందూ మహాసముద్రం పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన ఈ అల్పపీ డనం, ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ గురువారం నాటికి వాయుగుండంగా బలపడనుందని తెలిపింది.

## విద్యార్థులు రాజకీయాల్లోకి వచ్చి సమాజంలో

# మార్పు తీసుకురావాలి: లోకేశ్



**అమరావతి, పతాకం న్యూస్:** విద్యార్థులు భవిష్యత్ రాజకీయాల్లో కీలకపాత్ర వహించి, సమాజంలో మార్పు తీసుకురావాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) సందర్భంగా రాష్ట్ర శాసనసభ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి లోకేశ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులచే నిర్వహించిన నమూనా అసెంబ్లీ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... యువగళం పాదయాత్ర సమయంలో రాజ్యాంగ పుస్తకం పట్టుకుని తిరిగాను. పాదయాత్ర సమయంలో నన్ను అడ్డుకున్న పోలీసులకు ఆర్టికల్ 19లో పొందుపర్చిన రైట్ టు ఫ్రీడమ్ గురించి చెప్పాను. వారు అదంతా మాకు తెలీదు, ఎస్పీతో మాట్లాడమని చెప్పేవారు. పిల్లలకు చిన్నవయసులోనే రాజ్యాంగ హక్కులు, బాధ్యతల గురించి తెలియజేయాలని ఆనాడే నిర్ణయించుకున్నాను. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో నేను రాజకీయాల్లోకి వచ్చా. నేను స్టాన్ ఫోర్డ్ ప్రవేశపరీక్ష సందర్భంగా రాసిన వ్యాసంలో ప్రజాసేవ, పాజిటివ్ లీడర్ షిప్ తో సమాజంలో మార్పు వస్తుందని రాశాను. మీరు భవిష్యత్తులో ఏ వృత్తిలోకి వెళ్లినా నైతికతను వీడొద్దు. రాజకీయాల్లో పాజిటివ్ లీడర్ షిప్ తేవడానికి కృషిచేయండి. ప్రపంచంలో ఏ దేశంలోకి వెళ్లినా భారతదేశం, ఆంధ్రప్రదేశ్ కు గర్వకారణంగా (తరువాయి 2వ పేజీలో)

## 10 రోజులు వైకుంఠద్వార దర్శనం ..

# 7 రోజులు సామాన్య భక్తులకే: నాయుడు



**తిరుపతి, పతాకం న్యూస్:** తిరుమలలో డిసెంబరు 30 నుంచి జనవరి 8 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు ఉంటాయని తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. వైకుంఠ ద్వార దర్శనాల ఏర్పాట్లపై ఆయన బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. 10 రోజుల్లో 7 రోజులు టోకెన్లు లేకుండా అనుమతి ఉంటుందన్నారు. తొలి 3 రోజులు మాత్రం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారికి దర్శనం కల్పిస్తామని తెలిపారు. మిగిలిన ఏడు రోజులు సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామన్నారు. జనవరి 2 నుంచి 8 వరకు రోజుకు 15 వేల చొప్పున ప్రత్యేక ప్రవేశ దర్శనాలు కల్పిస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వివరించారు. రోజుకు 1000 శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లు అందుబాటులో ఉంటాయని ఆయన అన్నారు. పది రోజులు ప్రత్యేక, వీఐపీ బ్రేక్, చంటి పిల్లల దర్శనాలు రద్దు చేశామని బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

## సంక్రాంతి తర్వాత కోనసీమలో

# డ్రెయిన్ల సమస్యకు పరిష్కారం: పవన్

**కోనసీమ, పతాకం న్యూస్:** సమస్య మూలాల నుంచి కేంద్రం సహకారం వరకు కృషి చేస్తానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తాను కోనసీమ కొబ్బరి రైతుల గొంతుకనవుతానని అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించిన పవన్ కల్యాణ్ శంకరగుప్తం డ్రెయిన్ కారణంగా దెబ్బతిన్న కొబ్బరి తోటల రైతులతో ముఖాముఖి నిర్వహించారు. కేశనపల్లిలో కొబ్బరి రైతులతో మాట్లాడుతూ పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రూ.22 కోట్ల నిధులు ఇచ్చి హడావుడి చేసి వెళ్లిపోయేందుకు తాను రాలేదని, సంక్రాంతి తర్వాత కోనసీమ అంతా డ్రెయిన్ల సమస్య పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తామని హామీ ఇచ్చారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన తప్పులను కరెక్ట్ చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు తెలియజేస్తున్నామని పవన్ కల్యాణ్ అన్నారు. అబద్ధపు మాటలు చెబితే యువత నమ్మరని అన్నారు. ఈ సందర్భంగా అధికారులను పవన్ సున్నితంగా హెచ్చరించారు. శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై అధికారులకు నివేదిక చదివి వినిపించారు. కోనసీమ కొబ్బరి రైతుల సమస్యపై పూర్తి అవగాహన ఉండాలని ఇంకా శంకరగుప్తం డ్రెయిన్‌కు ఉన్న ఆక్రమణలపై అధికారులు ఎందుకు దృష్టి పెట్టలేదని అన్నారు. గతంలో ఇరిగేషన్ నిపుణుడు రోశయ్య కమిటీ ఇచ్చిన నివేదికను పక్కన పెట్టేశారని పవన్ కల్యాణ్ చెప్పారు. "రూ.22 కోట్ల నిధులు ఇచ్చి హడావిడి చేసి వెళ్లిపోయేందుకు నేను రాలేదు. సంక్రాంతి తర్వాత కోనసీమ అంతా డ్రెయిన్ల సమస్య పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తాం. వరాలు ఇవ్వడానికి నేను



ముఖ్యమంత్రి స్థానంలో లేను. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం చంద్రబాబుకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. గత ప్రభుత్వం చేసిన తప్పులను కరెక్ట్ చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు తెలియజేస్తున్నానని పవన్ తెలిపారు.




పతాకం న్యూస్ APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

## రాజ్యాంగ లక్ష్యాలు కాపాడుకోవాలి !

నవంబర్ 26 అత్యంత ప్రముఖమైన రోజు. ముఖ్యంగా ఆధునిక, లౌకిక, ప్రజాస్వామ్య, భారతదేశ నిర్మాణంలో ఈ రోజుకు చాలా ప్రాధాన్యత ఉంది. భ్షరత రాజ్యాంగం ఏర్పడిన తర్వాత చర్చ మొత్తం సహజంగానే రాజ్యాంగం చుట్టే తిరుగుతుంది. రాజ్యాన్ని నిర్వహిస్తున్న బడా పెట్టుబడిదారులు, వారి మిత్రవర్గాల గురించి చర్చ జరగటం తగ్గిపోయింది. గడచిన కాలంలో భారత రాజ్యాంగం అనేకసార్లు సవరించ ˜బడింది. అనేకసార్లు పాలకవర్గాలు తమ ప్రయోజనాల దృష్ట్యా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగసభలో ముసాయిదాని ప్రవేశపెడుతూ ''రాజ్యాంగం ఎంత ఉన్నతమైనదైనా దాన్ని అమలుచేసేవారు ఉన్నతులు కాకపోతే అది ఒక చెడ్డ రాజ్యాంగంగానే నిరూపించబడుతుంది'' అని చేసిన హెచ్చరిక నేటి పరిస్థితులకు సరిగ్గా సరిపోతుంది. ఈ నేపథ్యంలో అసలు భారత రాజ్యాంగ లక్ష్యాలు కాపాడుకోగలమా అనేది ప్రశ్నార్థకంగా మారింది. భారత రాజ్యాంగ పరిషత్ భారత రాజ్యాంగాన్ని రూపొందించింది. 1949 నవంబర్ 26న ఆమోదం పొందిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చింది. రాజ్యాంగ నిర్మాణంలో రాజ్యాంగ నిర్మాతలు ఆధునిక ప్రపంచంలోని తాత్విక పునాదులను అనుసరించారు. ఉదారవాదం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకికవాదం, గాంధీవాదం మొదలైన మూల సూత్రాలను రాజ్యాంగంలో పొందుపర్చారు. సమన్యాయ పాలన, ప్రాథమిక స్వేచ్ఛలు ప్రజలకు ఉండాలని భావించారు. ప్రజలందరికీ ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం జరగాలని ప్రతిపాదించారు. వీటన్నింటి ఆధారంగా రాజ్యాంగ మౌలిక లక్షణాలు రూపొందాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక రాష్ట్రాలలో ఇతర పార్టీల ప్రభుత్వాలు అధికారంలో వుండటం సహించలేకపోతున్నది. అన్ని రాష్ట్రాలలో తమ బిజెపి ప్రభుత్వాలు గాని, తమకు అనుకూలమైన ప్రభుత్వాలు గాని (ఆంధ్రప్రదేశ్‌లో లాగా) వుండాలని భావిస్తున్నది. ఇతర పార్టీల నాయకులను, రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులు పెట్టడానికి కేంద్ర సంస్థలను వినియోగిస్తున్నది. సిబిఐ, ఎన్‌ఫోర్స్మెంట్ డైరెక్టరేట్, ఎన్.ఐ.ఎ, ఇన్‌కంటాక్స్ డిపార్ట్మెంట్ మొదలగు సంస్థలను ఉసిగొల్పి, తమ దారిలోకి తెచ్చుకోవాలని ప్రయత్నించటం పూర్తిగా ప్రజాస్వామ్య వ్యతిరేకం. ఫెడరల్ విధానంలో భిన్నమైన రాజకీయ పార్టీలు గెలుపొందటం, అధికారంలో ఉండటం చాలా సహజమైన విషయాలు. కానీ బిజెపికి తనకు వ్యతిరేకంగా ఉండే భిన్నమైన రాజకీయ పార్టీలు అధికారంలో ఉండటం నచ్చటం లేదు. ఇది ఫెడరల్ విధానానికి పూర్తి విరుద్ధం. గత పదేళ్లుగా 2014-2025 వరకు భారత ఫెడరల్ వ్యవస్థ (సమాఖ్య విధానం) పై దాడులు జరుగుతున్నాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించటం, గవర్నర్లను రాష్ట్ర ప్రభుత్వాలపై ఉసిగొల్పడం చేస్తోంది. రాష్ట్రాలలో తమకు నచ్చని పార్టీలు అధికారంలో వున్న చోట, ఆ పార్టీలను చీల్చటానికి ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రయత్నిస్తోంది. ఈ చర్యలన్నీ ఫెడరలిజంపై దాడులుగానే భావించాలి. మార్చి 31న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి. నాగరత్న హైదరాబాద్‌లో జరిగిన ఒక సమావేశంలో కొన్ని రాష్ట్రాలలో గవర్నర్లు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాల గవర్నర్లు తీసుకున్న నిర్ణయాలను జస్టిస్ నాగరత్న తన ప్రసంగంలో ప్రస్తావించారు. అదే ప్రసంగంలో పెద్దనోట్ల రద్దుపై ఏ స్థాయిలో సంప్రదింపులు జరగలేదని, పెద్దనోట్ల రద్దు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించాయన్నారు. ఆమె ప్రస్తావించిన అంశాలు కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష ధోరణిని ధ్రువపరుస్తున్నాయి. భారతదేశానికి గల భిన్నత్వం దృష్ట్యా ఫెడరల్ రాజ్యాంగం అవసరమని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. రాజ్యాంగంలో ''ఫెడరల్'' అనే పదం ప్రత్యక్షంగా ఉపయోగించకపోయినప్పటికీ, రాజ్యాంగంలోని ఒకటవ నిబంధనలో 'యూనియన్ ఆఫ్ స్టేట్స్' అనే వ్యాక్యాన్ని ఉపయోగించారు. అనగా కేంద్రం, రాష్ట్రాలు రెండూ బలంగా వుండాలని భావించారు. ప్రఖ్యాత రాజనీతి శాస్త్రవేత్త ఎ.వి. డైసీ ఫెడరలిజానికి నాలుగు లక్షణాలు ప్రతిపాదించాడు. అవి కేంద్ర %-% రాష్ట్రాల మధ్య అధికార విభజన, లిఖిత రాజ్యాంగం, స్వతంత్ర న్యాయవ్యవస్థ, ద్విసభా విధానం. ఈ నాలుగు లక్షణాలు భారత రాజ్యాంగంలో వున్నాయి. రాజ్యాంగం 7వ షెడ్యూల్లో కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలుగా అధికార విభజన జరిగింది. కేంద్ర జాబితాలో 97 అంశాలు, రాష్ట్ర జాబితాలో 66 అంశాలు, ఉమ్మడి జాబితాలో 47 అంశాలు వుంచారు. సాధారణ సమయాలలో భారత రాజ్యాంగం ఫెడరల్ రాజ్యాంగంగా వుంటుందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్పష్టంగా పేర్కొన్నారు. గవర్నర్లు కేంద్ర-రాష్ట్రాల మధ్య సంధానకర్తలుగా వ్యవహరించాలని రాజ్యాంగం భావించింది. కానీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నియమించిన గవర్నర్లు బిజెపి యేతర పార్టీల పాలిత రాష్ట్రాలలో ముఖ్యమంత్రులను, రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులు పెడుతూ, కేంద్ర ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, పంజాబ్ మొదలగు రాష్ట్రాలలో గవర్నర్ల వ్యవహారశైలి పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నది. తమిళనాడు, కేరళ శాసనసభ ఆమోదించిన అనేక బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపితే, రాష్ట్రపతి కూడా ఆమోదించకపోవటంతో కేరళ ప్రభుత్వం, తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. కేరళ, తమిళనాడు అసెంబ్లీ సమావేశాలలో గవర్నర్లు తమ ప్రసంగాన్ని చదవకుండానే పోడియం దిగిపోవటం తీవ్ర అభ్యంతరకరమైన విషయం. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సిఫార్సు చేసిన ఒక మంత్రి చేత ప్రమాణ స్వీకారం చేయించటానికి గవర్నర్ అంగీకరించలేదు. సుప్రీంకోర్టు ఆదేశించిన తరువాత ప్రమాణ స్వీకారం చేయించారు. మహారాష్ట్రలో శివసేన పార్టీ చీలినప్పుడు, గవర్నర్ చీలిక వర్గంవైపు పక్షపాత ధోరణి ప్రదర్శించి, సహాయం చేశారు. గవర్నర్ల ద్వారా ఎన్నికైన ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం.

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు

### ఈ నెల 30న అఖిలపక్ష భేటీ



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేలా చూసేందుకు అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నవంబర్ 30వ తేదీన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీలో ప్రభుత్వం చర్చకు తీసుకురావాలనుకుంటున్న బిల్లులు, ఇతర ముఖ్యమైన అంశాలపై విపక్షాలకు వివరించి, వారి సహకారం కోరనుంది. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సిట్టింగ్‌లు ఉంటాయి. అయితే, ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని సభలో బలంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సభలో అనుసరించాల్సిన వ్యూహం, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం వంటి అంశాలపై చర్చించేందుకు విపక్షాలు కూడా ప్రత్యేకంగా సమావేశమయ్యే అవకాశం ఉంది. మొత్తం మీద, ఈ సమావేశాలు అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధానికి వేదికగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

(మొదటిపేజీ తరువాయి)

## గొప్పకాదు: చంద్రబాబు

రాజ్యాంగానిదని వెల్లడించారు. అమెరికా అధ్యక్షులుగా ఇప్పటి వరకూ మహిళ ఎన్నిక కాలేదు, భారత దేశంలో మాత్రం మహిళలు ప్రధానమంత్రులు, రాష్ట్రపతిలు, మంత్రులు అయ్యారని తెలిపారు. చాయ్ వాలాను భారత ప్రధానిని చేసి దేశ దశ–దిశ మార్చే అవకాశం కల్పించటం మన రాజ్యంగ గొప్పతనమని అన్నారు. బాధ్యతలు నిర్వర్తించకుండా హక్కుల కోసం మాత్రమే పోరాడటం సబబు కాదని తెలిపారు. రాజ్యాంగానికంటే ఎవరూ గొప్పకాదని ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నారు.

విద్యార్థులు మాక్ అసెంబ్లీలో అదరకొట్టారని సీఎం చంద్రబాబు అభినందించారు. లెక్చరర్‌గా తనకు అవకాశం వస్తే తిరస్కరించి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఐఏఎస్‌లను కూడా కంట్రోల్ చేసే అవకాశం ఉంటుందనే ఆనాడు రాజకీయాల వైపు ఆసక్తి కనబరిచినట్లు వెల్లడించారు. సంక్షోభాలు ఎవరికైనా సహజమన్న చంద్రబాబు వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు పోతేనే విజయాలు సాధిస్తామని చెప్పారు. మాక్ అసెంబ్లీలో తనకంటే సమర్థంగా విద్యార్థులు పాత్ర పోషించారని ప్రశంసించారు. ఒక్క విద్యార్థి కూడా తడబడకుండా కొత్త ఎమ్మెల్యేలకంటే బాగా ప్రదర్శన ఇచ్చారన్నారు. విద్యార్థుల ఆత్మస్థైర్యానికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యాశాఖ రూపొందించిన బాలల రాజ్యాంగం పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు.

## పరిస్థితి: జగన్

గతంలో తమ హయాంలో సీజన్ ముగిసేలోపు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం అని చెప్పారు. చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటిదాకా ఇన్‌పుట్ సబ్సిడీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అని అన్నారు. ఏపి లో రైతుల పరిస్థితి దారుణంగా తయారైంది అని జగన్ అన్నారు. వ్యవసాయమే దండగ అని చంద్రబాబు నమ్ముతున్నారని ఆరోపించారు. అన్నదాత సుఖీభవ కింద రూ.40 వేలు ఇస్తామని.. రూ.10 వేలు కూడా ఇవ్వడం లేదు అని విమర్శించారు. ఆఖరికి ఎరువులు సైతం బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి నెలకొందని ధ్వజమెత్తారు. ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌ను విద్యుత్ ఆదా పేరిట మూసివేయడంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న కోల్డ్ స్టోరేజ్‌లు కూడా వాడుకోవడం లేదని అన్నారు. వైసిపి హయాంలో వ్యవసాయం అనేది ఒక పండుగలా జరిగిందని.. చంద్రబాబు సిఎం అయ్యాక ఈ రంగం తిరోగమనంలో పయనిస్తోందని జగన్ మండిపడ్డారు.

## తీసుకురావాలి: లోకేశ్

నిలబడాలని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో 7 లక్షల మందితో పోటీపడి మీరంతా ఇక్కడకు రావడం చాలా ఆనందంగా ఉంది. మనసులో ఒకటి సాధించాలి అనుకున్నపుడు దాని వెనుక ఎంతో కష్టం ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో పెట్టాలని పోరాడాను. ఈ రోజు మనం చూసింది లివింగ్ క్లాస్ రూమ్ ఆఫ్ డెమోక్రసీ. శాసనసభ కార్యకలాపాలన్నీ మీరు ఈరోజు చూశారు. అనేక ప్రశ్నలు, బిల్లులు తెచ్చారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమం చేయాలన్నది మన ప్రభుత్వ లక్ష్యం. రైతుల సమస్యలు, పిల్లలు సెల్ ఫోన్ ఎడిక్షన్, యాంటీ డ్రగ్స్ క్యాంపెయిన్ పై నమూనా అసెంబ్లీలో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు క్రమశిక్షణ, హుందాతనం ముఖ్యం. శాసనసభలో చాలా ఎమోషన్స్ ఉంటాయి. వాటిని అదుపు చేసుకున్నపుడే ప్రజాస్వామ్య భాగస్వామ్యం ఏర్పడుతుంది. 1949లో భారతదేశ రాజ్యాంగాన్ని అమలు చేయడం జరిగింది. ఎంతోమంది పెద్దల కృషితో, చర్చల ద్వారా ఏర్పాటుచేసుకున్నాం. కేవలం మన ప్రాథమిక హక్కుల గురించి కాదు, బాధ్యతల గురించి కూడా తెలుసుకోవాలి. విలువలు, సమష్టి బాధ్యత గురించి ఆలోచించాలి. ప్రజాస్వామ్యంలో ప్రతివ్యక్తి స్వరం చాలా ముఖ్యం. ఇది మనమంతా గుర్తుపెట్టుకోవాలి. నమూనా అసెంబ్లీలో మీ వాయిస్ విన్నాం. మంత్రులంతా చూశారు. శాసనసభ చైతన్యవంతంగా నడవాలని అనుకున్నాం. హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించి ముందుకెళ్లాలి. ఏడాది క్రితం ఇదే కాంపౌండ్ లో సీఎం చంద్రబాబు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. పిల్లల కోసం బాలల భారత రాజ్యాంగాన్ని తెస్తాం, యావత్ దేశ పిల్లలకు అందించే బాధ్యత తీసుకుంటానని మాట ఇచ్చాను. మీ అందరి సమక్షంలో ఆ పుస్తకాన్ని ఈరోజు ముఖ్యమంత్రిచే ఆవిష్కరించాం. దీనిని పిల్లలకు అర్థమయ్యే రీతిలో రూపొందించాం. రాజ్యాంగం భారతదేశానికి ఆత్మ లాంటిది. గాంధీజీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా అజాద్ వంటి వారి స్ఫూర్తిప్రదాతల గాథలతో రూపొందించాం. మంగళగిరికి చెందిన కనకపుట్లమ్మను నిన్న ఇంటికి పిలిపించి మాట్లాడాను. వారి కుటుంబం నేపథ్యం నాకు స్ఫూర్తినిచ్చింది. ఆమె తండ్రి పోలియోతో బాధపడుతుంటే... తల్లితో కలిసి కూరగాయల వ్యాపారం చూసుకొని, పొద్దున స్కూలుకెళ్లి చదువుకొని క్లాస్ టాపర్ గా మనముంద నిలుచింది. మీ అందరి సక్సెస్ లో తల్లిదండ్రుల కృషి చాలా ఉందని లోకేశ్ తెలిపారు.

## ఏపీ అసెంబ్లీలో అదరగొట్టిన విద్యార్థులు..

## నిజమైన సభను తలపించిన 'మాక్ అసెంబ్లీ'





**అమరావతి, పతాకం న్యూస్:** చట్టాలు చేయడం ముఖ్యం కాదు, వాటిని పాటించడమే అత్యంత ప్రధానం. ప్రతిపక్షం లేవనెత్తిన సమస్యలకు ప్రభుత్వం నిర్మాణాత్మకంగా పరిష్కారం చూపినప్పుడే అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ స్ఫూర్తిని చాటుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. రాజ్యాంగ విలువలు, చట్టసభల కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న ఆలోచనకు ఇది రూపం దాల్చింది. నిజమైన అసెంబ్లీని తలపించేలా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ వాగ్ధాటితో, విషయ పరిజ్ఞానంతో అందరినీ ఆకట్టుకున్నారు.రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 175 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఈ మాక్ అసెంబ్లీని నిర్వహించారు. ఇందులో ముఖ్యమంత్రిగా ఎం. లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య, ఉపముఖ్యమంత్రిగా కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా చిన్మయి, స్పీకర్‌గా స్వాతి వ్యవహరించారు. సభాపతి ఎన్నిక నుంచి బిల్లుల ఆమోదం వరకు అన్ని ప్రక్రియలను విద్యార్థులే స్వయంగా నిర్వహించారు. అధికార, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు, సమస్యలపై చర్చలతో సభా కార్యక్రమాలు హోరాహోరీగా సాగాయి. ముందుగా ప్రొటెం స్పీకర్ ఆధ్వర్యంలో సభ ప్రారంభమైంది. జాతీయ గీతాలాపన అనంతరం స్పీకర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. కోడూరు ఎమ్మెల్యేగా ఉన్న విద్యార్థి కే. లోకేశ్వర్ రెడ్డి.. కుమారి స్వాతి పేరును స్పీకర్ పదవికి ప్రతిపాదించగా, మరో సభ్యుడు బి. అనిల్ కుమార్ బలపరిచారు. స్వాతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించగానే, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆమెను గౌరవంగా స్పీకర్ కుర్చీ వద్దకు తోడ్కొని వెళ్లారు. స్పీకర్ ఎన్నిక తర్వాత ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ నిర్వహించారు. వ్యవసాయం, విద్య, హోం, క్రీడలు, పట్టణాభివృద్ధి వంటి పలు శాఖలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులుగా ఉన్న విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యంగా, విద్యార్థుల్లో మొబైల్ వ్యసనంపై ఈ ఏడాది ఎన్ని కేసులు నమోదయ్యాయనే ప్రశ్నకు, వందల్లో కేసులు నమోదయ్యాయని విద్యాశాఖ మంత్రి తెలిపారు. బాధితులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, డీ–అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు పరిశీలనలో ఉందని చెప్పారు. అయితే, మంత్రి సమాధానంపై ప్రతిపక్ష సభ్యుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రభుత్వం వద్ద కచ్చితమైన లెక్కలు లేవు. మీరు పైలట్ సెంటర్లు తెరిచేలోగా విద్యార్థుల భవిష్యత్తు స్విచ్ ఆఫ్ అయిపోతుంది" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొంది. మంత్రి స్పందిస్తూ, "మేం విద్యార్థులను బాధితులుగా చూస్తున్నాం, మీరు అల్లరి మీద దృష్టిపెట్టారు" అంటూ బదులిచ్చారు. అనంతరం సభలో 'ఆంధ్రప్రదేశ్ పిల్లల ఆన్‌లైన్ భద్రత–సోషల్ మీడియా నియంత్రణ బిల్లు–2025', 'ఆంధ్రప్రదేశ్ విద్యార్థి పర్యావరణ పరిరక్షణ చట్టం–2025' అనే రెండు బిల్లులను ప్రవేశపెట్టారు. పర్యావరణ పరిరక్షణ బిల్లుపై ప్రతిపక్షం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలనే నిబంధన పిల్లలపై భారం మోపడమేనని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన తెలిపారు. స్పీకర్ ఎంతగా విజ్ఞప్తి చేసినా వారు వెనక్కి తగ్గకపోవడంతో మార్షల్స్‌ను పిలవాల్సి వచ్చింది. మార్షల్స్ రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న సభ్యులను సభ నుంచి బయటకు పంపించారు. అనంతరం మూజువాణి ఓటింగ్ ద్వారా రెండు బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. మాక్ అసెంబ్లీ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు హాజరయ్యారు. పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. మంత్రి నారా లోకేశ్ స్వయంగా విద్యార్థులకు శాసనసభ, శాసనమండలి హాళ్లను చూపించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. వారితో కలిసి భోజనం చేసి, ఫోటోలు దిగి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియపై మరుపురాని అనుభూతిని అందించింది.

## పరకామణి చోరీ కేసులో సీఐడీ విచారణకు హాజరైన మాజీ ఏఈవో ధర్మారెడ్డి



**విజయవాడ, పతాకం న్యూస్:** తిరుమల శ్రీవారి పరకామణి డాలర్ల చోరీ కేసు విచారణలో భాగంగా టీటీడీ మాజీ అదనపు ఈవో ధర్మారెడ్డి ఈరోజు సీఐడీ ఎదుట హాజరయ్యారు. విజయవాడలోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో ఏడీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలోని అధికారులు ఆయన్ను విచారిస్తున్నారు. ఈ కేసులో భాగంగానే టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని నిన్న సీఐడీ అధికారులు ప్రశ్నించిన విషయం తెలిసిందే. 2023 ఏప్రిల్ 7న తిరుమల పరకామణిలో 920 అమెరికన్ డాలర్లను సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ చోరీ చేస్తూ పట్టుబడ్డారు. అప్పట్లో టీటీడీ విజిలెన్స్ విభాగంలో ఎస్సైగా ఉన్న సతీశ్ కుమార్ ఫిర్యాదుతో తిరుమల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అదే ఏడాది మే 30న రవికుమార్‌పై చార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. అయితే, తదనంతర పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీఐడీ చేపట్టింది. డిసెంబర్ 2వ తేదీలోగా దర్యాప్తు నివేదికను సమర్పించాల్సి ఉంది.

ఈ కేసులో అత్యంత కీలకమైన విషయం ఏమిటంటే, తొలుత ఫిర్యాదు చేసిన ఎస్సై సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ కేసుకు సంబంధించి విచారణ కోసం రైలులో తిరుపతి వస్తుండగా, ఆయన రైల్వే ట్రాక్‌పై శవమై కనిపించడం ఇటీవల తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో సీఐడీ విచారణలో పలువురు ఉన్నతాధికారులను ప్రశ్నిస్తుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# విశాఖ కలెక్టరేట్‌లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ శాసన సభ అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుళ్ల జోగేశ్వరావు, ఇతర సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సామూహిక ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగ పీఠికను చదువుతూ అందులో సారాంశాన్ని వెల్లడించారు. విశాఖపట్టణం ఆర్డీవో సుధాసాగర్ రాజ్యాంగ పీఠికను చదవగా అందరూ అనుసరిస్తూ సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంచనాల కమిటీ సభ్యులు ఏలూరి సాంబశివరావు, నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, పి. సూర్యనారాయణ రాజు, వరుదు కళ్యాణి, కలెక్టరేట్ ఏఓ బి.వి. రాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్‌కు మాతృవియోగం



**అనకాపల్లి, పతాకం న్యూస్:** అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ తల్లి చింతకుంట రత్నమ్మ (83) కన్నుమూశారు. బుధవారం తెల్లవారుజామున 3:39 గంటలకు ఆమె తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా రత్నమ్మ వృద్ధాప్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అనంతరం వారి స్వగ్రామం పోట్లదుర్తికి తీసుకెళ్లారు. పోట్లదుర్తిలో చికిత్స పొందుతూ ఇవాళ తెల్లవారుజామున ఆమె తుదిశ్వాస విడిచారు. రత్నమ్మ మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. రత్నమ్మ భర్త చింతకుంట మునుస్వామి నాయుడు. ఆమెకు ఆరుగురు సంతానం. వారిలో.. కుమారులు సీఎం సురేశ్, సీఎం రమేశ్, సీఎం ప్రకాశ్, సీఎం రాజు.. కుమార్తెలు గుమ్మళ్ల మాధవి, పాటూరు విజయలక్ష్మి ఉన్నారు. ఆమె అంతిమ సంస్కారాలు గురువారం ఉదయం 11 గంటలకు కడప జిల్లా, ఎర్రగుంట్ల మండలం, పోట్లదుర్తి గ్రామంలో నిర్వహించామన్లి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఓ ప్రకటన విడుదల చేశారు. రత్నమ్మ మృతి వార్త తెలుసుకున్న పలువురు ప్రముఖులు సీఎం రమేశ్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటున్నారు. ఆమె మృతికి సంతాపం తెలుపుతున్నారు.

## విజయశ్రీ బ్లడ్ సెంటర్ మూసివేత




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విజయశ్రీ బ్లడ్ సెంటర్‌పై ఔషధ నియంత్రణ, పరిపాలనా విభాగం అధికారులు కొరడా ఝుళిపించారు. రక్తాన్ని శుద్ధి చేయడంలో ప్రమాణాలు పాటించకపోవడం, అర్హులైన సిబ్బంది లేకపోవడం, అనుమతి లేకుండా పరికరాలను మరోచోటకు తరలించడం వంటి అంశాలను తీవ్రంగా పరిగణిస్తూ సెంటర్‌ను మూసివేయించాల్సిందిగా రాష్ట్ర ఔషధ నియంత్రణ, పరిపాలనా విభాగం డైరెక్టర్ ఆదేశాలు జారీచేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు మూడు నెలల కిందట రాష్ట్రవ్యాప్తంగా బ్లడ్ బ్యాంకుల్లో ఔషధ నియంత్రణ, పరిపాలనా విభాగం అధికారులు తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా మహారాణిపేటలోని విజయశ్రీ బ్లడ్ సెంటర్‌కు వెళ్లిన అధికారులకు అక్కడి పరిస్థితులను చూసి కళ్లు బైర్లు కమ్మాయి. సాధారణంగా బ్లడ్ బ్యాంక్ నిర్వహించాలంటే తప్పనిసరిగా మెడికల్ ఆఫీసర్, టెక్నీషియన్, స్టాఫ్ నర్సు ఉండాలి. అయితే, విజయశ్రీ సెంటర్‌లో టెక్నీషియన్ తప్ప ఎవరూ లేరు. అలాగే, రక్తాన్ని శుద్ధి చేసే పరికరాలను అధికారులకు సమాచారం ఇవ్వకుండానే మరోచోటకు తరలించినట్టు, రక్తాన్ని సేకరించేటప్పుడు రక్తదాతకు సంబంధించిన ఆరోగ్య సమాచారాన్ని తీసుకోవడం లేదని గుర్తించారు. రక్తదాత నుంచి రక్తాన్ని సేకరించిన సమయంలో గానీ, తరువాత గానీ ఏదైనా ఇబ్బంది కలిగితే ప్రాథమిక చికిత్స అందించే పరిస్థితి అక్కడ లేదు. ఈ సెంటర్‌లో లోపాలను గుర్తించి సమాధానం ఇవ్వాలని కోరుతూ మూడు నెలల కిందట అధికారులు నోటీసులు జారీచేశారు. నెలలు గడిచినప్పటికీ సమాధానం ఇవ్వకపోవడంతో గత నెలలో మరోసారి తనిఖీలు నిర్వహించారు. అప్పటికీ అదే పరిస్థితి కొనసాగడంతో ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. దానిని ఆధారంగా చేసుకున్న ఔషధ నియంత్రణ, పరిపాలన విభాగం డైరెక్టర్ బ్లడ్ సెంటర్‌ను మూసేయాలంటూ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా ఔషధ నియంత్రణ, పరిపాలనా విభాగం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది సహాయంతో సెంటర్‌ను క్లోజ్ చేశారు.

## మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**అనకాపల్లి, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా కృష్ణ దేవిపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ కిల్లో దీనబంధు కిడ్నీ సంబంధిత వ్యాధితో గత నెలలో మరణించారు. వారి కుటుంబాన్ని ఆదుకునే లక్ష్యంతో అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాల 2003 బ్యాచ్ మేట్స్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రూ.1,50,000/- ఆర్థిక సహాయం అందించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా దివంగత హెడ్ కానిస్టేబుల్ భార్య కిల్లో రాధ మరియు కుమారుడు నిఖిలేష్ విజయ్ (8 సంవత్సరాలు) కు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 2003 బ్యాచ్ మేట్స్ నాగరాజు, మహేష్, కాంతి కిరణ్, సత్యనారాయణ, రమణ, వరాహ బాబు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో పనిచేసిన సహచరుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన 2003 బ్యాచ్ మేట్స్ అందరికీ అభినందనలు. ఇటువంటి సేవాభావం ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శం. కష్టకాలంలో ఒకరి కోసం అందరూ అండగా నిలవాలి" అని పేర్కొన్నారు.

## కొండకర్ల ఆవకు చేయూత ఇద్దాం



**అనకాపల్లి, పతాకం న్యూస్:** కొండకర్ల ఆవలో చేపలు పట్టుకుని జీవించే వారికి చేయూత ఇద్దాం అని ఏక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రోజెక్ట్స్ నేషనల్ ప్రాజెక్ట్స్ మేనేజర్ డాక్టర్ ఇర్ఫాన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం కొండకర్ల లో చేపలు పట్టుకుని జీవించే వారికి టార్ఫాలిన్ లు పంపిణీ చేశారు. అక్కడ ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. కొండకర్ల ఆవలో చేపలు పట్టి జీవిస్తున్న వారికి విశాఖపట్నం మేఘాద్రిగెడ్డ లో చేపలు పట్టి అమ్మి జీవిస్తున్న వారికి చేయూత ఇవ్వడానికి తాము ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆవ చుట్టూతా పండ్లు, ఔషధ జాతి, పక్షులు గూళ్ళు పెట్టుకునే మొక్కలు నాటి పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొండకర్ల ఆవ ఇన్ ల్యాండ్ ఫిషర్ మేన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం రమణ అప్పారావు, కార్యదర్శి నాగేశ్వరరావు, పలువురు మహిళలు, ఏక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రోజెక్ట్స్ సంస్థ హెచ్ ఆర్ డి ఐ కృష్ణ కుమారి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొని మాట్లాడారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలి: కలెక్టర్ దినేశ్‌కుమార్



**పాడేరు, పతాకం న్యూస్:** జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని అధికారులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ ఆదేశించారు. జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్‌పై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలోని పాడేరు, రంపచోడవరం, అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 2002లో ఓటరు జాబితా ఆధారంగా తాజా ఓటర్ల జాబితాను పరిశీలించి, వారిని మ్యాపింగ్ చేయాలన్నారు. మూడు నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, తహశీల్దార్లు, సూపర్‌వైజర్లు, బూత్ లెవల్ అధికారులు యుద్ధప్రాతిపదికన ఈ ప్రక్రియను చేపట్టాలన్నారు. ప్రధానంగా పాడేరు నియోజకవర్గం పరిధిలో జి.మాడుగుల, కొయ్యూరు మండలాలు, రంపచోడవరం నియోజకవర్గంలో వై.రామవరం మండలంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ఎక్కువగా పెండింగ్‌లో ఉందని తెలిపారు. ఆయా ప్రాంతాలకు చెందిన అధికారులు ఓటర్ల మ్యాపింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ఈ నెల 27న ముఖ్య ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ఉందని, మ్యాపింగ్ ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ఎన్నికల సీఈవో వివేక్‌యాదవ్ డిసెంబరు 7న జిల్లాలో పర్యటిస్తారని, అప్పటికి పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని, ఓటర్ల మ్యాపింగ్‌లో తప్పులు, నిర్లక్ష్యం వంటివి ప్రదర్శించే వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. బూత్ లెవల్ అధికారులుగా వ్యవహరిస్తున్న వీఆర్‌వోలు, సర్వేయర్లు, ఇతర శాఖల సిబ్బంది తమ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారికి ఎంపీడీవోలు సహకరించాలన్నారు. ఓటర్ల మ్యాపింగ్‌తో పాటు కొత్త ఓటర్ల నమోదు, మృతుల పేర్లు తొలగింపు, ఇతర సవరణలు పక్కాగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జేసీ, ఐటీడీఏ పీవో టి.శ్రీపూజ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, ఆర్‌డీవో లోకేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేడ్కర్, అన్ని మండలాలకు చెందిన తహశీల్దార్లు, సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం



**గాజువాక, పతాకం న్యూస్:** భారతదేశ పార్లమెంట్లో భారత రాజ్యాంగం ఆమోదించబడి 77 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గాజువాక పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గాజువాక నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తమిరీ శివప్రసాద్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దొడ్డి సత్య రావు, గాజువాక టిడిపి నాయకులు సూరిశెట్టి పెంటారావు, కదిరి పోలరాజు పాల్గొన్నారు.

## 28న పాడేరులో జరిగే జాబ్ మేళాను వినియోగించుకోండి: ఎంపీడీవో



**కొయ్యూరు, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,పాడేరు,సూచనల మేరకు 28 నవంబర్ న పాడేరులోని జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో 10 కంపెనీల ద్వారా నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా నిర్వహించబడుతుందని కొయ్యూరు మండల అభివృద్ధి అధికారి జిడివి ప్రసాద్ రావు తెలియజేసారు,కనుక మండలానికి చెందిన నిరుద్యోగ యువతి,యువకులు మీ అర్హతలతో హాజరు కావాలని,మరియు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రత్రిక ముఖంగా తెలియజేశారు..

## గ్రీన్ అంబాసిడర్స్ హెల్త్ ఎలివేన్స్ అమలు చేయాలని ఎంపీడీవో ఆఫీస్ వద్ద ధర్నా



**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం 24 గ్రామపంచాయతీలలో రెండు పంచాయతీలు మినహా ఎక్కడా కూడా హెల్త్ ఎలిమెంట్స్ అమలు చేయడం లేదు. జిల్లా కలెక్టర్ ఆదేశాల అమలు చేయాలని కోరుతూ రోలుగుంట ఎంపీడీవో కి వినతిపత్రం అందజేశారు . రాష్ట్ర ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ స్వచ్ఛభారత్ పేరు మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి గ్రామాల్లో తడి చెత్త పొడి చెత్త డంపింగ్ యార్డ్ కు తీసుకొని వెళ్తారు. దీంతో పాటు డ్రైనేజ్ క్లీనింగ్ పరిశుభ్రంగా ఉంచుతారు. ఇప్పటికైనా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల్ని ఎంపీడీవో తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు కాపితో పాటు ఎంపీడీవోకి వినతిపత్రం అందజేయడం జరిగింది.

## రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు ఆధ్వర్యంలో నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు




**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నూతన క్రిమినల్ చట్టాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ కొత్త చట్టాల్లో తీసుకువచ్చిన మార్పులు,విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రస్తుత సమాజంలో మనకు న్యాయపరమైన అంశాలు మనం తెలుసుకుంటే మనకు గాని మన చుట్టుపక్కల ఉన్న కుటుంబాలకు గాని ఫ్రెండ్స్కు గాని సమాజంలో మరి ఏ కుటుంబీకులకు సాయపడవచ్చునని అందుకే ఈరోజు మీ ముందు ఈ చట్టాల పైన న్యాయవేస్తోంది పైన అవగాహన గురించి మీకు వివరించడం జరుగుతుందని అన్నారు. అలాగే మనకి విద్యతో పాటు న్యాయం ధర్మం విశ్వాసం పైన మీరు తెలుసుకోవాలని మీ ద్వారా పదిమందికి తెలియపరచాలని కాలేజీ ప్రిన్సిపల్ అప్పలరాజు సమక్షంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అప్పలరాజు, వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు ఇతర ఉపాధ్యాయులు సత్తిబాబు, శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మెప్మాలో మరో మాయ

- రుణాలకు సంబంధించిన రికార్డులు గల్లంతు
- బోదిబోమంటున్న పొదుపు మహిళలు




**ఒంగోలు, పతాకం న్యూస్:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో అవినీతి డొంక కదులుతోంది. భారీగా నిధుల దోపిడీ బహిర్గతమవుతోంది. ఆర్పీలు బోగస్ గ్రూపులు సృష్టించి పెద్దమొత్తంలో దోచుకున్న వ్యవహారంలో ఒక్కొక్కరి పాత్ర వెలుగు చూస్తోంది. తాజాగా కార్యాలయంలోని బ్యాంకు లింకేజీ అధికారి పాత్ర బయటపడింది. బోగస్‌లను గుర్తించి ఉన్నతాధికారులకు తెలియజేయాల్సిన ఆమె అందుకు భిన్నంగా వ్యవహరించినట్లు తెలిసింది. 2022 నుంచి బ్యాంకుల ద్వారా మంజూరైన రుణాల రికార్డులు మాయం కావడం అనేక అనుమానాలు, ఆరోపణలకు తావిస్తోంది. మెప్మాలో అవినీతి బాగోతం తవ్వేకొద్దీ బయటపడుతోంది. అక్రమార్కులు అనేక అడ్డదారులు తొక్కినట్లు వెల్లడవుతోంది. ఏకంగా రికార్డులనే మాయం చేసే స్థాయికి వ్యవహారం వెళ్లినట్లు సమాచారం. బోగస్ బాగోతం తేల్చేందుకు విచారణ కమిటీని నియమించారు. ఆ కమిటీ రెండు రోజులుగా విచారణ చేస్తోంది. బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన ఫైళ్లు, ఇతర సమాచారం అందించాలని విచారణాధికారులు కోరగా అవి మాయమైనట్లు తెలుస్తోంది. ఈ రికార్డులు కార్యాలయంలో పనిచేసే బ్యాంకు లింకేజీ అధికారి వద్ద ఉండాలి. ఒక్కటి కూడా లేకుండా అన్నీ కన్పించకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2022 నుంచి బోగస్ గ్రూపుల కథ మొదలైనట్లు సమాచారం.అప్పటి నుంచి నెలవారీ జాబితా, రిపోర్టులు ప్రస్తుతం కనిపించడం లేదని బ్యాంకు లింకేజీ అధికారి చెప్పడం చర్చనీయాంశమైంది. ఆమెను పూర్తిస్థాయిలో విచారిస్తేనే అసలు విషయం వెలుగు చూసే అవకాశం ఉంది. పట్టణ పొదుపు మహిళల కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. రుణాలు మంజూరు చేసి ప్రోత్సహిస్తోంది. పేద మహిళలు చిరువ్యాపారాలు చేసుకునేందుకు అవసరమైన రుణాల కోసం బ్యాంకర్ల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా కనికరించడం లేదు. రకరకాల మెలికలు పెట్టి ఇబ్బంది పెడుతున్నారు. బోగస్ గ్రూపులకు మాత్రం కళ్లు మూసుకుని రూ.కోట్లు మంజూరు చేయడంపై అనుమానాలు కలుగుతున్నాయి. రూ.20లక్షల రుణాన్ని ఒక పొదుపు గ్రూపునకు మంజూరు చేయాలంటే వారందరు బ్యాంకు మేనేజరుకు కనిపించాలి. అలాగే మంజూరైన రుణం మొత్తం పొదుపు సభ్యుల బ్యాంకు ఖాతాల్లోనే జమచేయాలి. కానీ ఇక్కడ ఇవేమీ జరగలేదు. దీంతో కోట్లలో జరిగిన అవినీతిలో బ్యాంకర్ల పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. టార్గెట్‌లతోపాటు కొందరు కాసులకు కక్కుర్తి పడి బోగస్ గ్రూపులకు సహకరించినట్లు తెలుస్తోంది. రుణాల మంజూరు చేసిన జాబితాలు బయటపెట్టకపోవడంతో బ్యాంకర్లపైనా అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఐ-బొమ్మ రవిపై ఐదు కేసులు.. మరో కేసులో 14 రోజుల రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు




**హైదరాబాద్, పతాకం న్యూస్:** పైరసీ వెబ్‌సైట్ ఐ-బొమ్మ నిర్వాహకుడు రవికి నాంపల్లి కోర్టు మరో కేసులో 14 రోజుల రిమాండ్ విధించింది. సైబర్ క్రైమ్ పోలీసులు ఈ రోజు రవిని కోర్టులో హాజరుపరిచారు. రవిపై సైబర్ క్రైమ్ పోలీసులు ఇదివరకే 5 కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం రెండో కేసులో అతడిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు.మిగిలిన మూడు కేసులకు సంబంధించి కూడా పోలీసులు పీటీ వారెంట్ దాఖలు చేశారు. కోర్టు అనుమతితో ఆ మూడు కేసుల్లోనూ అరెస్టు చూపనున్నారు. రవిని పోలీసు కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. ఇదివరకే పోలీసులు రవిని ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ విచారణలో కీలక విషయాలు రాబట్టినట్లు తెలుస్తోంది.

## కురుపాం గురుకులంలో ఎస్ఎఫ్ఐ నేతల పర్యటన




**పార్వతీపురం, పతాకం న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాం గురుకుల పాఠశాలను ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి ఐషీ ఘోస్, రాష్ట్ర అధ్యక్షులు కె.రామ్మోహన్ బుధవారం సందర్శించారు. ఇటీవల 10వ తరగతి విద్యార్థినులు తోయక అంజలి, కల్పన మరణించిన ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు పాఠశాలని పరిశీలించినట్టు వారు తెలిపారు. పాఠశాల మౌలిక వసతులు, హాస్టల్ పరిసరాలు, భద్రతా వ్యవస్థలు, ఆరోగ్య పరిస్థితులను క్షుణంగా పరిశీలించినట్టు ఐషీ ఘోస్ పేర్కొన్నారు. విద్యార్థుల జీవన విధానంలో ఏవైనా లోపాలు ఉన్నాయో తెలుసుకునేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు రాజ్యాంగ శాసనాల ప్రాముఖ్యతను, ప్రజాస్వామ్యంలో యువత బాధ్యతలను వివరించారు. ఘటనపై పూర్తి నిజాలు వెలుగులోకి రావాలని, నిర్లక్ష్యం ఉన్నట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం



**అరకులోయ, పతాకం న్యూస్:** అరకులోయ స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు ఆధ్వర్యంలో, పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం ప్రిన్సిపల్ పి. చలపతిరావు మాట్లాడుతూ "1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించింది. అందుకే ఈ రోజును రాజ్యాంగ ఆమోద దినోత్సవంగా జరుపుకుంటున్నాం.రాజ్యాంగ నిర్మాణానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది.11 మంది సభ్యుల డ్రాఫ్టింగ్ కమిటీకి డా. బి.ఆర్. అంబేద్కర్ ఛైర్మన్‌గా వ్యవహరించారు.

2015 నుంచి భారత ప్రభుత్వం నవంబర్ 26ని అధికారికంగా 'సంవిధాన్ దివస్'గా ప్రకటించింది. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలను కాపాడటమే రాజ్యాంగ లక్ష్యం" అని తెలిపారు. విద్యార్థినులు ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ముఖ్య బాధ్యతల గురించి తెలుసుకోవాలని, ఆ జ్ఞానాన్ని కుటుంబం సమాజంలో పంచాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ హెచ్.ఓ.డి. కే. ధర్మారావు, కే. స్వర్ణలత, ఎన్. నాగేశ్వరరావు, సుభాన్ బొడ్నాయక్ ,సి.హెచ్. మురళీకృష్ణ తదితరులు రాజ్యాంగ ప్రాముఖ్యతపై తమ ప్రసంగాలు ఇచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థినుల కోసం వ్యాస రచన, క్విజ్, డ్రాయింగ్, పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

## టెక్కలిలోకి నందిగాం




**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** జిల్లా సౌకర్యమే లక్ష్యంగా.. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లాలో రెవెన్యూ డివిజన్ల పరిధిలో మార్పులు చేస్తూ మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి వర్గంతో సమీక్ష నిర్వహించారు. పలాస రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న నందిగాం మండలాన్ని ఇకపై టెక్కలి రెవెన్యూ డివిజన్‌లో విలీనానికి ఆమోదం తెలిపారు. దీంతో పాలన మెరుగుపడనుందని, ప్రయాణ భారం తగ్గనుందని ఈ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాల పునర్విభజన, రెవెన్యూ డివిజన్ల సవరణలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, అ?ధికారుల నివేదికలను పరిశీలించేందుకు ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసిన ఈ కమిటీ.. నందిగాం మండలాన్ని పలాస నుంచి తప్పించి, టెక్కలి డివిజన్‌లో కలపాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీనిని నిశితంగా పరిశీలించిన రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించి రెవెన్యూ శాఖ నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి. త్వరలోనే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి అధికారికంగా 'నందిగాం' మండలాన్ని టెక్కలి డివిజన్ పరిధిలోకి బదలాయించే ప్రక్రియను పూర్తి చేయనున్నారు. నందిగాం మండలం భౌగోళికంగా టెక్కలికి అత్యంత సమీపంలో ఉంటుంది. పైగా టెక్కలి నియోజకవర్గం పరిధి మండలం కూడా. అయితే గతంలో వైసీపీ ప్రభుత్వం.. జిల్లాల పునర్విభజన, కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు.. కారణాలతో పలాస రెవెన్యూ డివిజన్ పరిధిలో చేర్చింది. దీంతో పరిపాలనాపరమైన పనుల కోసం.. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం రైతులు, సామాన్య ప్రజలు పలాస వెళ్లాల్సి వచ్చేది. ఇది దూరాభారంతో పాటు, సమయం, డబ్బు వృథా అయ్యేలా చేస్తోందన్న ఆవేదన స్థానికుల్లో ఎప్పటి నుంచో ఉంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో నందిగాం వాసులకు ఆర్డీవో కార్యాలయం మరింత చేరువ కానుంది. టెక్కలి డివిజన్‌లోకి మారడం వల్ల ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులో ఉంటాయని, పనులు వేగవంతం అవుతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## "అరకులోయ"లో మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు



**అరకులోయ, పతాకం న్యూస్ :** అరకు ప్రాంతంలో పర్యాటకుల భద్రత కోసం మద్యం సేవించి వాహనాలు నడపడం అడ్డుకునేందుకు పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. అరకులోయ వాయుపుత్ర మోటార్ యూనియన్ సభ్యులతో జరిగిన అవగాహన సదస్సులో అరకు ఎస్సై జి. గోపాలరావు, రైల్వే ఎస్సై మాట్లాడుతూ "మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు. అరకు ప్రముఖ పర్యాటక ప్రాంతం కావడంతో ఇక్కడికి వచ్చే పర్యాటకులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం మన బాధ్యత. అందుకే అన్ని వాహనాల వద్ద డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ రికార్డులు తప్పనిసరిగా ఉండాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో వాయుపుత్ర మోటార్ యూనియన్ అధ్యక్షులు పి. నాగార్జున, ఉపాధ్యక్షులు రమణ, కార్యదర్శి రాము, సలహాదారులు సాంబయ్య బ్రదర్స్, ఎస్.కె. యాసిల్, డీజే రాజేష్, ఎస్. సంజీవ్ జాన్ మరియు యూనియన్ ఓనర్-డ్రైవర్లు పాల్గొన్నారు.

## అన్నదాతల్లో తుఫాన్ అలజడి



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** అన్నదాతల్లో తుఫాన్ అలజడి రేగుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారనుంది. శుక్రవారం నాటికి ఇది తుఫాన్‌గా మారి జిల్లాలో ఈ నెల 29, 30 తేదీల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 3.80 లక్షల ఎకరాల్లో వరిసాగు చేశారు. ఇప్పటికే 1.5 లక్షల ఎకరాల్లో వరి కోతలు పూర్తి కాగా, సుమారు 60వేల ఎకరాల్లో నూర్పులు కూడా చేపట్టారు. ధాన్యం రోడ్లమీద.. కళ్లాల్లో ఉన్నాయి. జిల్లాలో గార, శ్రీకాకుళం రూరల్, ఆమదాలవలస, సరుబుజ్జిలి, ఎల్.ఎన్.పేట, హిరమండలం, కొత్తూరు, పాతపట్నం, సారవకోట, టెక్కలి, జలుమూరు, నరసన్నపేట, పోలాకి మండలాల్లో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సమయంలో తుఫాన్ హెచ్చరికలతో రైతులు దిగులు చెందుతున్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా మంగళవారం మబ్బులు వేయడంతో కోతలు నిలిపేశారు. వరిపనలు కుప్పలుగా వేసి భద్రపరిచే పనిలో నిమగ్నమయ్యారు.

## డూలి క్వారీలో జోరుగా
## అక్రమ రంగురాళ్ళ తవ్వకాలు: బాబురావు

**అడ్డతీగల, పతాకం న్యూస్:** అడ్డతీగల మండలం దుప్పులపాలెం, మల్లవరం మామిళ్ళ గ్రామాలకు ఆనుకుని ఉన్న తపసికొండ రిజర్వుడ్ ఫారెస్ట్ పరిధిలో "డూలి క్వారీ"లో గత కొద్దీ రోజులుగా జోరుగా అక్రమ రంగురాళ్ళ తవ్వకాలు జరుగుతున్నాయని "ఆదివాసీ సంక్షేమ పరిషత్"(274/16) అల్లూరి జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు అన్నారు .అటవీని రక్షించవలసిన ఫారెస్ట్ అధికారులు దళారులతో కుమ్మక్కై కమిషన్లకు అలవాటు పడి ఫారెస్ట్ చట్టాలను అమలు చేయకుండా ఉద్యోగపరమైన బాధ్యతలను మరచి అక్రమ



రంగురాళ్ల తవ్వకాలు జరిపే ముఠాలపై ఒక్క కేసు కూడా పెట్టకుండా అదుపులోకి తీసుకున్న ముఠా సభ్యులపై ఎలాంటి చర్యలు లేకుండా వదలి పెట్టటం వెనుక అంతరార్థం ఏంటని ప్రశ్నించారు. ఫారెస్ట్ అధికారులు మరియు సిబ్బంది తాము కూడా దళారులమే అన్నట్లుగా ప్రవర్తించటాన్ని ఆయన తప్పు పట్టారు.ఎన్ని పిర్యాదులు చేసిన సంబందిత అధికారులు పట్టించుకోవడం లేదని గతంలో "రాయి క్వారీ"ని బాంబులతో పేల్చిన వారిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా తప్పుడు నివేదికలతో ఉన్నతధికారులకు నివేదించారాని గ్రామంలో ఎలాంటి విచారణ చేయలేదని గుట్టు చప్పుడు కాకుండా ఆ స్టోరీని ముగింపు పలికారని, అనంతరం కొన్ని రోజులు తర్వాత "గొడ్డలి క్వారీ" ని తవ్వటానికి పోలీస్ మరియు ఫారెస్ట్ వారికి డబ్బులు కట్టామని ఎలాంటి ఇబ్బందులు రావని చెప్పి ఇతర గ్రామాల నుండి సభ్యులను తీసుకుని వచ్చి స్థానిక ఆదివాసులను టీమ్ లీడర్లు గా ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న పేసా ఉపాధ్యక్షులు వారికి తెలియనికుండా రహస్యంగా వారితో స్థానిక దళారులు మరియు స్థానికేతర దళారులతో కలసి తవ్వకాలు జరిపారని ఆ విషయం పేసా ఉపాధ్యక్షులు వారి దృష్టికి వెళ్ళటంతో పోలీస్ మరియు ఫారెస్ట్ వారికి చరవాణి ద్వారా పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. అలాగే ప్రస్తుతం "డూలి క్వారీ" ని కూడా దుప్పులపాలెం గ్రామంలో ఉన్న స్థానిక దళారులు అడ్డతీగల, దుశ్చర్తి, నర్సీపట్నం, కాకినాడ, రాజమండ్రి ప్రాంతాలకు చెందిన దళారులతో కలసి పోలీస్ మరియు ఫారెస్ట్ వారి సహకారంతో అక్రమ రంగురాళ్ళ తవ్వకాలు జరిపిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయని ఈ అంశాలు పరిగణలోకి తీసుకోని ఆలోచిస్తే అధికారులకు అక్రమ రంగురాళ్ళ తవ్వకాలతో సంబంధాలు ఉన్నాయనే అనుమానాలు వస్తున్నాయని అన్నారు. ఈ విషయాలపై లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.

## చింతపల్లి మండలంలో "రైతన్నా-మీ కోసం" కార్యక్రమం

**చింతపల్లి, పతాకం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రైతన్నా-మీ కోసం"కార్యక్రమం చింతపల్లి మండలంలోని ఎర్రబొమ్మల,కొమ్మంగి,కొత్తపాలెం-1,తాజంగి-2 గ్రామపంచాయతీల్లో శనివారం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రొబ్బ హస్వంత్,డైరెక్టర్ చెన్నకేశవ,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మామిడి రాజుబాబు, ఐటిడిపి ఇంచార్జ్ వి.మహేంద్ర,మాజీ మండల అధ్యక్షులు బేరా సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.వైస్ చైర్మన్ రొబ్బ హస్వంత్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు,రాబోయే 2026-2027 సంవత్సరాలకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు,విత్తనాలు,ఎరువులు,సబ్సిడీ పథకాలు వంటి అంశాలపై రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు.

## కలగా లెదర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం



**అనంతపురం, పతాకం న్యూస్:** అనంతపురం జిల్లా శింగనమల మండలం రాచేపల్లి వద్ద ఉన్న లెదర్ ఫ్యాక్టరీ పున:ప్రారంభం ఓ కలగా మారింది. ప్రతి ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులకు ఈ ఫ్యాక్టరీ ప్రారంభం ప్రచార అస్త్రంగా మారుతోంది తప్ప, ఆచరణ రూపం దాల్చడం లేదని మండలవాసులు, నిరుద్యోగులు వాపోతున్నారు. రాచేపల్లి వద్ద సుమారు 45 ఎకరాల్లో 2,000లో అప్పటి ప్రభుత్వం లెదర్ ఫ్యాక్టరీని ప్రారంభించింది. అప్పట్లో చెన్నైలో 15 మందికి, ఆ తర్వాత 2004-2008లో అనంతపురంలోని అంబేద్కర్ భవనంలో మరి కొంతమందికి శిక్షణ ఇచ్చారు.

2006-2008 మధ్యలో రాచేపల్లిలోని లెదర్ ఫ్యాక్టరీ భవనంలోనూ శిక్షణ పొందారు. వారిలో ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటీ కులాలకు చెందిన సుమారు 1,500 మందికి వరకూ ఉన్నారు. ఇక్కడ లెదర్ చెప్పులు, లెదర్ బ్యాగులు, లెదర్ బెల్టులు తయారు చేసేవారు. ఆ తర్వాత పలు కారణాలతో నెలల వ్యవధిలోనే లెదర్ ఫ్యాక్టరీ మూతబడింది. దీంతో, మండలంలోని నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికితోడు ఫ్యాక్టరీ నిర్మాణానికి దాదాపు 45 మంది ఎస్సి రైతులు తమ భూములను ఇచ్చారు. ఫ్యాక్టరీ ప్రారంభం కాగానే నిర్వాసిత రైతు కుటుంబాలకు ఉపాధి కల్పిస్తామని అప్పట్లో ఇచ్చిన హామీ నేటికీ అమలు కాలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లెదర్ ఫ్యాక్టరీని పున:ప్రారంభించాలని మండల ప్రజలు, నిరుద్యోగులు, భూములు ఇచ్చిన రైతులు కోరుతున్నారు.

## కూటమివి పంచ సూత్రాలు కాదు, పంచ మోసాలు: షర్మిల



**అమరావతి, పతాకం న్యూస్:** కూటమి ప్రభుత్వం రైతుల కోసం ప్రకటించిన 'పంచ సూత్రాలు' నిజానికి 'పంచ మోసాలు' అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వం రైతు సంక్షేమం పేరుతో పచ్చి బూటకాలు ఆడుతోందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. గడిచిన 17 నెలలుగా రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని షర్మిల మండిపడ్డారు. "సాగుకు సమాధి కట్టి, ఇప్పుడు అన్నదాతల మేలు కోసం పంచసూత్ర ప్రణాళిక అనడానికి, ప్రచారం చేసుకోవడానికి కూటమి ప్రభుత్వానికి సిగ్గుండాలి" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం చేసిన ఐదు మోసాలను ఆమె తన ప్రకటనలో ప్రస్తావించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించకుండా ఎగ్గొట్టారని, పంటలకు కనీస మద్దతు ధర కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సగం మంది రైతులకు మొండిచెయ్యి చూపారని విమర్శించారు. అరటి, టమాటా, ఉల్లి ధరలు రూపాయికి పడిపోయినా ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయలేదని, చివరికి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు కూడా అందించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేశారని షర్మిల ధ్వజమెత్తారు.

## దివంగత ప్రగడ కోటయ్యకు ఘన నివాళులు




**గాజువాక, పతాకం న్యూస్:** గాజువాక నియోజకవర్గం 71వ వార్డు శ్రీరామ్ నగర్ లో చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య 30వ వర్ధంతి సందర్భంగా బుధవారం కోటయ్య కి ఘన నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు, రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్,రాష్ట్ర వీవర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేతరంగ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే తన ఊపిరిగా తుదిశ్వాస వరకు కృషిచేసిన "ప్రజాబంధు" కోటయ్య 1915 జూలై 26న జన్మించారన్నారు.చేనేత కార్మికులకు ప్రయోజనం కలిగించేందుకు సహకార సంఘాలు ఒక మార్గంగా కోటయ్య నమ్మారు.చేనేతరంగంతో పాటు రైతులు, జిన్నింగ్, స్పిన్నింగ్, కాంపోజిట్ మిల్లులపై ఆమూలాగ్రం అధ్యయనం కోటయ్య చేసారన్నారు.ఆయన హయాం లోనే ఆంధ్ర ప్రాంతంలో ఆనాడు 200 పైగా నూతన చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసారు.అసంఘటితంగా ఉన్న చేనేత రంగం అభివృద్ధికి వారు నేసి బట్టలకు సరైన గిట్టుబాటు ధర లభించడానికి కార్మికుల కష్టాలు కడతేర్చడానికి ప్రగడ కోటయ్య కృషి చేసారు అని,చీరాల వద్ద 17 వేల ఎకరాలకు పైగా బంజరు భూములను పేదలకు పంపిణీ చేసే విషయంలో చీరాల సముద్ర తీర ప్రాంతంలో సేద్యపునీటి సౌకర్యమ్ కల్పించడంలో.చీరాల, నెల్లూరు, రాజమండ్రి పట్టణాలలో సహకార నూలు మిల్లులు ఏర్పాటు చేయడంలో కోటయ్య కృషి చాలా ఉందన్నారు. రాజకీయాలు, చేనేత రంగానికి అంకితమైన ప్రగడ కోటయ్య చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారు.రాజ్యసభ సభ్యుడిగా చేనేత పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి చివరిక్షణం వరకు కృషిచేసిన ప్రగడ కోటయ్య 1995 నవంబర్ 26న తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో దేశంలో చేనేత పరిశ్రమ, కార్మికులు పెద్ద దిక్కును కోల్పోయినట్లయింది అని పప్పు రాజారావు అన్నారు.ఈ కార్యక్రమములో వానపల్లి జగ్గారావు, డా.దుబా రాజు, మాడేమ్ అప్పలరాజు, కొడాలి మధుసూదనరావు,పి.సూర్య ప్రకాశరావు పాల్గొన్నారు.

# భారీగా పడిపోయిన ఉల్లి ధరలు.. 'ఉల్లి'కి అంత్యక్రియలు



**భోపాల్:** ఉల్లి ధరలు భారీగా పతనమవడంతో ఆందోళన చెందుతున్న మధ్యప్రదేశ్ రైతులు వినూత్న రీతిలో తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మంద్‌సర్ జిల్లా ధమ్నార్ గ్రామానికి చెందిన రైతన్నలు ఉల్లిగడ్డలను ఊరేగింపుగా తీసికెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. మార్కెట్‌లో ధర చాలా తక్కువగా ఉన్నదని, కనీసం పెట్టుబడి, రవాణా ఖర్చులు కూడా రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉల్లిగడ్డలు పేర్చిన పాడెను పూలతో అలంకరించి, దానిని బ్యాండు మేళంతో ఊరేగిస్తూ స్మశానవాటికకు తీసికెళ్లారు. అనంతరం సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. మధ్యప్రదేశ్‌లోని మాల్వా-నిమర్ బెల్టులో ఉల్లిగడ్డలను అధికంగా పండిస్తారు. దేశంలో అత్యధికంగా ఉల్లిని సాగు చేసే ప్రాంతాలలో ఇది ఒకటి. ఉల్లిని కష్టపడి పండించి మండీకి తీసికెళితే కిలోకు రూపాయి నుంచి పది రూపాయల రేటు మాత్రమే వస్తోందని రైతులు వాపోయారు. చాలా మంది రైతులకు కిలోకు రూపాయి నుంచి రెండు రూపాయలు మాత్రమే దక్కుతున్నాయి. కిలో ఉల్లి ఉత్పత్తికి రూ.10-12 ఖర్చవుతోంది. కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా రాకపోవడంతో రైతన్నలు నిండా మునిగిపోతున్నారు.

'మాకు కనీస ధర కూడా రావడం లేదు. అందుకే ఉల్లిగడ్డలను ఊరేగించి అంత్యక్రియలు జరిపాము. పంట ఉత్పత్తికి చాలా ఖర్చయింది. ప్రభుత్వం నిద్ర మేల్కొనకపోతే మేము ఏం చేయాలి? ఖర్చులే రానప్పుడు ఎక్కడికి పోవాలి?' అని రైతు బద్రీలాల్ ధకడ్ ప్రశ్నించారు. అంత్యక్రియలు ఎందుకు నిర్వహించాల్సి వచ్చిందో మరో రైతు దేవీలాల్ విశ్వకర్మ వివరించారు. 'ఉల్లిగడ్డలు మాకు పిల్లల వంటివి. అవి మా కుటుంబంలో ఓ భాగం. అధిక వర్షాల కారణంగా రెండో పంట దెబ్బతిన్నది. ఇప్పుడు ఈ ఉల్లిగడ్డలు కూడా చనిపోయాయి. అందుకే అంత్యక్రియలు జరిపాము. మాకు ప్రభుత్వం కనీసం ఖర్చులు కూడా ఇవ్వడం లేదు' అని ఆయన తెలిపారు. ఉల్లిపై చాలా కాలంగా ఇరవై ఐదు శాతం ఎగుమతి సుంకం విధిస్తున్నారని, దీంతో విదేశాలలో అవి పోటీకి నిలవలేకపోతున్నాయని రైతులు చెప్పారు. అధిక సుంకాల కారణంగా ఎగుమతులు పడిపోయాయని, దేశంలో నిల్వలు పేరుకుపోయాయని, మండీలలో ధరలు పతనమయ్యాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞాపనలు చేసినప్పటికీ ఎగుమతి సుంకాన్ని తగ్గించడం లేదని, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రస్తుతం కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పటికీ ఒరిగిందేమీ లేదని వారు విమర్శించారు. కాగా అంత్యక్రియలు జరిగిన ప్రదేశానికి వచ్చిన తహసిల్దార్ రోహిత్ సింగ్ రాజ్‌పుట్‌కు రైతులు మెమొరాండం సమర్పించారు.

'ధరలు పెంచాలని రైతులు కోరారు. ప్రభుత్వం మద్దతు ధరకు ఉల్లిని కొనుగోలు చేయాలని అభ్యర్థించారు. వారు నాకు మెమొరాండం అందజేశారు. ఉల్లిగడ్డలకు అంత్యక్రియలు కూడా జరిపారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసికెళతాను. ఆయన ద్వారా ప్రభుత్వానికి కూడా రైతుల సమస్యలు తెలుస్తాయి' అని తహసిల్దార్ చెప్పారు. కాగా అంత్యక్రియల కార్యక్రమం అనేది ప్రారంభం మాత్రమేనని రైతులు హెచ్చరించారు. ఎగుమతి సుంకాన్ని రద్దు చేసి, సమంజసమైన ధరను కల్పించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు ప్రకటించారు.

## 4 కేజీల గంజాయి స్వాధీనం.. 12 మంది అరెస్టు

**మాచర్ల, పతాకం న్యూస్:** పట్టణంలో పెద్ద మొత్తంలో గంజాయి విక్రయిస్తున్న ముఠాను మాచర్ల పోలీసులు పట్టుకున్నారు. 22వ వార్డులో గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు కొద్ది రోజులుగా నిఘా వేసి రాత్రి దాడులు చేశారు. గంజాయి అమ్మేవారిని, కొనుగోలుదారులను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై వివరాలను పట్టణ పోలీస్‌స్టేషన్‌లో గురజాల డీఎస్పీ జగదీష్ మంగళవారం వెల్లడించారు. మాచర్ల పట్టణం, పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయించేవారిపై పట్టణ సిఐ వెంకటరమణ, ఎస్ఐలు అనంతకృష్ణ, వెంకట్రావు 15 రోజుల నుండి నిఘా వేసి ఉంచారని, పెద్ద మొత్తంలో గంజాయి చేతులు మారుతుండగా దాడులు చేసి 12 మందిని అరెస్టు చేయడంతోపాటు వారి నుండి నాలుగు కేజీల గంజాయిని, గంజాయిలో కలిపి విక్రయించే ఆరు బాటిళ్ల హాష్‌ష్‌ను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేశామని, కోర్టులో హాజరు పరుస్తామని చెప్పారు. నిందితుల్లో మాచర్ల చెందిన 9 మంది, శిరిగిరిపాడుకు చెందిన ఇద్దరు, మిట్టమీదపల్లె గ్రామానికి చెందిన ఒకరు ఉన్నట్లు వివరించారు. గంజాయి అమ్మే వాళ్లల్లో ఎక్కువమంది గంజాయి తాగటానికి అలవాటు పడి ఆ తరువాత తమతోపాటు తమ స్నేహితులుకు తీసుకెళ్తూ విక్రేతలుగా మారుతున్నారని చెప్పారు. విద్యార్థులు కూడా గంజాయి తాగుతున్నట్లు తెలిసిందని, వెంటనే మానుకోకుంటే కేసుల్లో ఇరుకొన్ని జీవతాలు నాశనం చేసుకున్నవారవుతారని హెచ్చరించారు. గంజాయి అమ్మేవారి వివరాలు, తాగే వారి



వివరాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చినవారి పేర్లు గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ చెప్పారు.

# కస్టడీ హింస, మరణాలు వ్యవస్థకు మాయని మచ్చ



- కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించినా పట్టదా?
- ఐదేళ్లవుతున్నా ఉలుకుపలుకూ లేకపోతే ఎలా?
- కేంద్ర ప్రభుత్వ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** పోలీసులు, దర్యాప్తు సంస్థల కస్టడీలో ఉంటూ హింసకు గురికావడం, మరణించడం వంటి ఘటనలు వ్యవస్థకే మాయని మచ్చ అని మంగళవారం నాడు ఒక కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. ఇలాంటి వ్యవస్థీకృత హింసకు తక్షణమే ముగింపు పలకాలని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఉద్ఘాటించింది. ఇందు కోసం తగిన చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించిన కేంద్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేసింది. పోలీసులు, దర్యాప్తు సంస్థల అధికారుల్లో జవాబుదారీతనం, పారదర్శకత పెంపొందించేలా అన్ని పోలీసు స్టేషన్లు, దర్యాప్తు సంస్థల కార్యాలయాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఐదేళ్ల కిందటే తాము ఆదేశించినా నేటికీ ఏర్పాటు చేయకపోవడం సబబు కాదని ఆక్షేపించింది. కస్టడీ వేధింపులను నివారించేందుకు సిబిఐ, ఇడి, ఎన్ఐఎ వంటి కార్యాలయాల్లో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయాలని తామిచ్చిన ఆదేశాలపై కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇదంతా చూస్తుంటే కేంద్రం, న్యాయస్థానాన్ని చాలా తేలిగ్గా తీసుకుంటోందని భావించాల్సి వస్తోందని పేర్కొంది. పోలీసు స్టేషన్లు, ఇంటరాగేట్ చేసే అధికారాలు కలిగిన కేంద్ర లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థల కార్యాలయాల్లో సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చి ఐదేళ్ళవుతోందని ధర్మాసనం గుర్తు చేసింది. రాజస్థాన్‌లో 8 మాసాల్లో 11 కస్టడీ మరణాలు చోటు చేసుకున్నాయన్న వార్తలు రావడంతో కస్టడీలో క్రూరత్వం ఇంకా తగ్గలేదని తెలుసుకుని కోర్టు దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. దీంతో 2020లో ఇచ్చిన తమ తీర్పును కేంద్రం, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏ మేరకు అమలు చేశాయో తెలుసుకోవడానికి తనకు తానుగా పున: పరిశీలించాలని బెంచ్ భావించింది. మంగళవారం ఈ అంశాన్ని పరిశీలించగా కేవలం 11మంది మాత్రమే తమ సమ్మతి తెలుపుతూ నివేదికలు ఇచ్చారు, కేంద్రమైతే కనీసం దీనిపై ఏ రీతిలోనూ స్పందించలేదని వెల్లడైంది. ఈ నేపథ్యంలో న్యాయస్థానాన్ని ఎందుకు ఇంత తేలిగ్గా తీసుకుంటున్నారని జస్టిస్ నాథ్ ప్రశ్నించారు. కాగా కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ న్యాయస్థానాన్ని తేలిగ్గా తీసుకోవడమంటూ ఏమీ లేదని తిరస్కరించారు. త్వరలోనే అఫిడవిట్ దాఖలు చేస్తామన్నారు. అఫిడవిట్ కాదు, సమ్మతిని తెలియచేసే నివేదిక అని జస్టిస్ మెహతా సరిదిద్దారు.మినహా వాస్తవంగా అణచివేయలేదని పేర్కొన్నారు. ఉగ్రదాడులు జరుగుతాయనే సమాచారంతో తనిఖీలు చేస్తున్న కేంద్రం ముందుగానే వాటిని ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. ఇలాంటి సమయాల్లో మతాన్ని టార్గెట్ చేసుకుని ప్రచారం చేయడం వల్ల వైషమ్యాలు పెరుగుతున్నాయి మినహా ఉగ్రవాదం తగ్గదని చెప్పారు.. ఇప్పటికైనా కేంద్రం స్పందించి అఖిలపక్షం ఏర్పాటు చేసి ఉగ్రవాద నివారణకు అవసరమైన సలహాలు సూచనలు తీసుకుని వాటిని అమలు చేయాలని కోరారు.మొంథా తుఫానులో నష్టపోయిన రైతులకు పరిహారం ఎగ్గొట్టేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి అన్నారు. పెద్దఎత్తున నష్టం వాటిల్లిందని తొలుత చెప్పిన ప్రభుత్వం ఎన్యుమరేషన్లో తగ్గించుకుంటూ వస్తోందని అన్నారు. వరి, అరటి, మొక్కజన్న, పసుపు వంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో రైతుల సంఖ్యను తగ్గిస్తున్నారని తెలిపారు. గతంలో ఉచిత పంటల బీమా వల్ల రైతులకు ఉపయోగం కలిగందని, ప్రస్తుతం అది లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అలాగే సిసిఎ అనుసరిస్తున్న విధానం వల్ల పత్తిరైతులకు అన్యాయం జరుగుతోందని, నిబంధనలు మార్చాలని డిమాండు చేశారు. మొక్కజన్న రైతులను ఆదుకోవాలని కోరారు. పంటలు దెబ్బతిన్న రైతులు, కౌలు రైతులు అందరినీ ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ‘షుగర్’ ముప్పు పెంచే అలవాట్లు ఇవే!

## ఇలాంటి లైఫ్ స్టైల్‌తో షుగర్ పెరుగుతుందంటున్న నిపుణులు!



ప్రస్తుతం చాలామంది ఎక్కువ సేపు ఆఫీస్‌లో కుర్చీలకు అతుక్కుపోయి పనిచేస్తుంటారు. ఇలా గంటల తరబడి కూర్చొని ఉండే అలవాటుతో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయంటున్నారు నిపుణులు. డెస్క్ ఉద్యోగాలు, కదలకుండా కూర్చొని పనిచేసే సిబ్బందికి ఇదో హెచ్చరికలాంటిదని చెబుతున్నారు. సాధారణంగా రక్తంలో గ్లూకోడ్ స్థాయిలు పెరగడానికి రోజువారీ ఆహారమే కారణమని చాలా మంది అనుకుంటారు. కానీ, మనకు ఉన్న చిన్నచిన్న అలవాట్లే ఈ ముప్పునకు కారణమవుతాయి. మనకు తెలియకుండానే మన రక్తంలో చక్కెర స్థాయిల్ని పెంచే అలవాట్లు గురించి ఇప్పుడు తెలుసుకుందాం! కదలకుండా అలా కూర్చొని ఉండిపోవటం కండరాలు, కీళ్ల మీదే కాదు, ఇతరత్రా అంశాల పైనా ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. జీవక్రియలు దెబ్బతింటాయని చెబుతున్నారు. డయాబెటిస్, గుండెజబ్బు వంటి దీర్ఘకాల సమస్యల ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఎక్కువ సేపు కుర్చీలకు అతుక్కుపోవడం ద్వారా శక్తి కోసం గ్లూకోజ్‌ని ఉపయోగించే మన కండరాల సామర్థ్యం తగ్గిపోతుందని పేర్కొంటున్నారు. అందుకే, ప్రతి అరగంట, గంటకు కొద్దిగా లేచి అలా తిరగడం వల్ల రక్తంలో గ్లూకోజ్?ను స్థిరీకరించడానికి ఉపయోగపడుతుందని సూచిస్తున్నారు. కండరాలను గ్లూకోజ్ స్పాంజ్‌లని అనుకుంటే, మనం కదిలేటప్పుడు అవి గ్లూకోజ్‌ని సమర్థంగా గ్రహిస్తాయని, అదే గంటల తరబడి కూర్చుంటే ఈ స్పాంజ్ ఆరిపోయినట్లు అవుతాయని చెబుతున్నారు. టైప్- 2 డయాబెటిస్‌లో ఇన్సులిన్ నిరోధకత ముఖ్యంగా కండరాల గ్రాహకాల వద్దే జరగడం వల్ల 30 నిమిషాల కన్నా ఎక్కువ సేపు కదలకుండా ఉంటే ఈ గ్రాహకాలు ఇన్సులిన్‌కు సరిగా స్పందించవని వివరిస్తున్నారు. దీంతో కండరాలు గ్రహించాల్సిన గ్లూకోజ్ రక్తంలోనే ఉండిపోవడంతో గ్లూకోజ్ స్థాయిలు పెరిగి ఇన్సులిన్ నిరోధకత క్షీణిస్తుందని పేర్కొంటున్నారు. పని ప్రదేశంలో తీవ్రమైన ఒత్తిడి ఉన్నా ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఒత్తిడితో కూడిన వాతావరణంలో ఎక్కువ సేపు కూర్చొని పనిచేయడం వల్ల కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ విడుదలై రక్తంలో గ్లూకోజ్ స్థాయిని మరింతగా పెంచుతుందని అంటున్నారు. ఒత్తిడిలో కూర్చోవడం కన్నా రిలాక్స్‌గా కూర్చోవడం జీవక్రియ పరంగా తక్కువ హానికరమని పేర్కొంటున్నారు. అందువల్ల చిన్న చిన్న విరామాలు తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ప్రతి అరగంటకు లేచి నిలబడటం, నడవడం, లిఫ్టు బదులు మెట్లు వాడటం, రక్త ప్రసరణను మెరుగుపరుచుకొనేందుకు ప్రయత్నించడం వంటివి చేయాలని సలహా చేస్తున్నారు. దీర్ఘకాలిక ఒత్తిడి క్రమంగా శరీర బరువు తగ్గడం, ఇన్సులిన్ నిరోధకత, విసెరల్ ఫ్యాట్ పేరుకుపోవడానికి కారణమవుతుందని అధ్యయనం పేర్కొంది. ఉదయాన్నే ఆఫీసుకు టైం అయ్యిందనో, ఆకలి వేయడం లేదనో ఒక్కోసారి కొందరు అల్పాహారం దాటవేస్తుంటారు. ఈ అలవాటు తక్షణ ప్రభావం చూపకపోయినా దీర్ఘకాలికంగా ఇబ్బందేనని అంటున్నారు నిపుణులు. దీంతో శరీరం శక్తి కోసం నిల్వ ఉన్న గ్లూకోజ్‌ని విడుదల చేయాల్సి వస్తుందని చెబుతున్నారు. దీంతో రక్తంలో చక్కెర వెంటనే పెరుగుతుందని, ఈ చర్య అతిగా తినడానికి కారణమై చక్కెర స్థాయిలను మరింతగా పెంచుతుందని తెలియజేస్తున్నారు. ఇన్సులిన్ ప్రతిస్పందనను తగ్గిస్తుందని వివరిస్తున్నారు. ఉదయం భోజనం తీసుకోకపోవడం వల్ల భోజనం, రాత్రి భోజనం తర్వాత రక్తంలో చక్కెర పెరుగుతుందని అధ్యయనం పేర్కొంది.

చాలా మంది అర్ధరాత్రైనా నిద్రపోరు. ఏదో సినిమా చూస్తూనో, ఫ్రెండ్స్‌తో చాటింగ్ చేస్తూనో నిద్రను నిర్లక్ష్యం చేస్తుంటారు. రాత్రి వేళ తగినంత నిద్ర లేకపోయినా ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఆకలి హార్మోన్లు ఎక్కువగా విడుదల కావడంతో మరుసటి రోజు ఉదయం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరగడానికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. తీపి లేదా అధిక కార్బోహైడ్రేట్‌లతో కూడిన ఆహారం తినాలనే కోరిక కలుగుతుందని పేర్కొంటున్నారు. తద్వారా మొత్తం గ్లూకోజ్ నియంత్రణను క్షీణింపజేస్తుందని తెలియజేస్తున్నారు. ఒక వ్యక్తి నిద్రపోయే సమయం ఇన్సులిన్, కార్టిసాల్ స్థాయిలను ప్రభావితం చేస్తుందని, ఈ రెండూ గ్లూకోజ్‌ను ప్రభావితం చేస్తాయని అధ్యయనం పేర్కొంది. ఆరోగ్యం బాగుండాలంటే ఆకుకూరలు తినాలి. వీటితో పాటు కొంచెం పీచు పదార్థాలు తింటే ఆరోగ్యం మరింత బాగుంటుంది. మలబద్ధకం మొదలు కొని గుండె జబ్బుల దాకా ఎన్నో రకాల సమస్యల నివారణకు ఫైబర్ ఫుడ్ దోహదం చేస్తాయి. ఫైబర్ లేని ఆహారం చాలా త్వరగా జీర్ణమైపోతుందంటున్నారు నిపుణులు. ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదింపజేయడం ద్వారా బ్లడ్ షుగర్‌ను స్థిరీకరించి, ఆకస్మిక పెరుగుదలను నియంత్రిస్తుందని చెబుతున్నారు. మనం రోజూ తినే భోజనంలో కార్బోహైడ్రేట్‌లతో పాటు కచ్చితంగా ఫైబర్ ఉండేలా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.



# సున్నిపిండితో చర్మంపై ఉన్న ట్యాన్ దూరం



అందాన్ని మెరుగ్గా కనిపించేలా చేయడానికి మార్కెట్లో ఎన్నో రకాల ప్రొడక్ట్స్ అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ కూడా బ్యూటీని ఎన్‌హాన్స్ చేస్తాయి. అందాన్ని మరింత పెంచుతాయని అనుకుంటారు. కానీ, ఇవన్నీ ఆర్టిఫీషియల్. పర్మినెంట్‌గా బ్యూటీని ఎన్‌హాన్స్ చేసే కొన్ని రూట్స్ ఉన్నాయి. అందులో ఒకటే సున్ని పిండి. అమ్మమ్మల కాలం నాటి ఈ సున్నిపిండితో చర్మాన్ని మెరిపించొచ్చు. మార్కెట్లో దొరికే సబ్బులు, బాడీ వాష్‌ల్లో రకరకాల కెమికల్స్ కలుస్తాయి. వాటి బదులు ఇంట్లోనే మనంతట మనమే తయారుచేసుకునే ఈ పౌడర్‌తో స్కిన్ గ్లో అమాంతం పెరుగుతుంది. మీరు పప్పులు తీసుకుంటే ముందుగా పప్పులన్నింటినీ దోరగా వేయించాలి. బియ్యాన్ని కూడా. వీటన్నింటిని చక్కగా పొడిలా చేయాలి. ఇందులోనే నీరు లేదా రోజ్ వాటర్ కలిపి వాడుకోవచ్చు. నానబెట్టిన సున్నిపిండిని మీరు బాడీకి రాసి స్క్రబ్‌లా రాయొచ్చు. ఇందులోనే మీరు రోజ్ పెటల్స్, ఓట్స్ పౌడర్, లికోరైస్ పౌడర్, వేప, తులసి, ఆరెంజ్ పీల్ వంటివి యాడ్ చేయొచ్చు.

సున్నిపిండిని అందరూ ఒకేలా చేయరు. ఒక్కొక్కరు ఒక్కోలా చేసి తమకి ఏది సెట్ అవుతుందో దాన్నే ట్రై చేస్తారు. ఎక్కువగా శనగపిండి, బియ్యపిండి, పెసరపిండిలను వాడతారు. ఇవి చక్కని స్క్రబ్స్‌లా పనిచేస్తాయి. వీటి కారణంగా స్కిన్‌పై పేరుకుపోయిన మృతకణాలు తొలగిపోయి స్కిన్ నిగనిగలాడుతుంది. అయితే, వీటిని మనం పిండి కొనుక్కొచ్చి చేయడం కంటే నార్మల్‌గా పప్పుల్ని తీసుకొచ్చి ఎండలో ఎండబెట్టి తర్వాత మిక్సీ పట్టండి. దీనిని మీరు స్క్రబ్‌లా వాడొచ్చు.

ఇక కొంతమంది సున్నిపిండిలో పసుపు, తులసి ఆకుల్ని మిక్సీ పట్టి కలుపుతారు. ఇవి మనకి యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్‌గా పనిచేసి చర్మాన్ని ఆరోగ్యంగా చేస్తాయి. మచ్చల్ని దూరం చేసి చర్మఛాయని పెంచుతాయి. ఫంగల్ ఇన్ఫెక్షన్స్‌ని రాకుండా చేస్తాయి. వీటితో పాటు మీకు నచ్చితే కమలాఫలం తొక్కలపొడి, గులాబీ రేకులు కూడా కలపొచ్చు. వీటిలో విటమిన్ ఎ, సిలు, చర్మాన్ని ఆరోగ్యంగా, తాజాగా ఉంచుతాయి.

# కార్పొరేట్ల లాభం కోసమే లేబర్ కోడ్స్?



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** కేంద్ర బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను 4 లేబర్‌కోడ్స్‌గా మార్చింది. 2019లో వేతనకోడ్‌ను, 2020లో పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రతా కోడ్, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్‌లకు పార్లమెంట్లో ఆమోదం పొందింది. అయినా, గత ఐదేళ్ల నుంచి వాటిని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి ధైర్యం చాలలేదు. బీహార్‌లో ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే లేబర్ కోడ్స్ అమలు చేసే నాలుగు జీఓలను కేంద్ర కార్మిక శాఖా మంత్రి మాన్‌సూఖ్ మాండివ్య ప్రకటించారు. ఈ లేబర్‌కోడ్‌లు కార్పొరేట్లకు అనుకూలం. కార్మికవర్గానికి వ్యతిరేకం.

కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్ర బీజేపీ ప్రభుత్వం లేబర్‌కోడ్‌లు తీసుకొచ్చింది. ప్రధాని మోడీ లేబర్‌కోడ్‌ల అమలు ఉత్తర్వులను సరళీకరణ విధానాలు అమల్లో భాగంగా అభివర్ణించారు. 'క్రోని కాపిటలిజం' కాలంలో కార్పొరేట్ల అత్యధిక లాభాలు గడించడానికి ప్రస్తుత చట్టాలు ఆటంకంగా ఉన్నాయి. అందుకోసమే ప్రస్తుత 29 కార్మిక చట్టాలను 4 లేబర్‌కోడ్‌లుగా కుదించి, అమల్లోకి తెచ్చారు. వాస్తవానికి పాలకవర్గం తమ దయా దాక్షిణ్యాలతో ఏ కార్మిక చట్టాన్ని రూపొందించలేదు. ప్రతి కార్మిక చట్టం వెనుక మహత్తరమైన పోరాటాలు ఉన్నాయి. అశేష త్యాగాల కారణంగా వచ్చిన కార్మిక చట్టాలను చెరుకు బండి రసాన్ని తీసినట్లు సారాన్ని పూర్తిగా తొలగించి, పిప్పినే మిగిల్చారు ఇప్పుడు. కార్మికవర్గం లేబర్‌కోడ్‌ల ద్వారా ఉన్న హక్కులను కోల్పోయింది. ఉన్న ఫళంగా పనిగంటలు పెంచితే కార్మికవర్గం సహించి ఊరుకోదు. ఐక్యంగా పోరాడి తిరిగి చట్టాలను సాధించుకుంటుంది. రానున్న కాలంలో ప్రతిఘటన, పోరాటాలు అనివార్యం.

లేబర్‌కోడ్‌ల పేరుతో నిర్వచనాలకే తిలోదకాలిచ్చారు. 'చట్టం' అనే పేరు లేకుండా కోడ్‌గా మార్చారు. ఇన్‌స్పెక్టర్ బదులుగా ఫెలిసిటేటర్ అని రూపాంతరం చేశారు. తనిఖీలు ఉండరాదనే కార్పొరేట్‌ల కోర్కెను ఈ విధంగా తీర్చారు. తనిఖీ లేకుండా ఏ చట్టమైనా అమలు జరుగుతుందా? కార్మిక చట్టాల్లోని జీతం, డీఏ, బోనస్, పీఎఫ్, ఈఎస్‌ఐ వగైరా ఏ ఒక్క అంశం అమలు జరగకపోయినా– అధికారులు తనిఖీ చేయాలి. ఇది ఇప్పటివరకూ చట్టాలు చేసే మార్గదర్శనం. కాని ఇకముందు యూనియన్లు ఫిర్యాదు చేసినా, కార్మికులు ఫిర్యాదు చేసినా ఎలాంటి తనిఖీలూ ఉండవు. ఇప్పటివరకూ చట్టాలు అమలు చేయకపోతే యజమానికి జైలుశిక్షలు విధించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇకముందు జరిమానాలే గాని జైలు శిక్షలుండవు. అంటే ఏ యజమానికి ఏ భయమూ ఉండదు. ఫలితంగా లేబర్‌కోడ్‌లో ఉన్న అంశాలు కూడా అమలు కావు. ఇప్పటి వరకూ ఉన్న 'ట్రైనీ' అనే పదం కూడా మాయమైంది. దానికి బదులు ఫిక్స్‌డ్‌టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో ఎన్ని సంవత్సరాలైనా పర్మినెంట్ చేయకుండా పని చేయించుకునే విధానం అమల్లోకి వస్తుంది. పేరు ఏది పెట్టినా కార్మికులను జీవితమంతా పర్మినెంట్ చేయకుండా పని చేయించడమే లేబర్‌కోడ్స్ సారాంశం.

ఇప్పటికే అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం లాంటి అనేక తరగతులను కార్మికులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు చెప్పినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. సామాజిక భద్రత, వృత్తిపర భద్రత కోడ్‌ల పేరుతో కార్మికులందరికీ భద్రత కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పడం పచ్చి మోసం. బిల్డింగ్, మైన్స్, బీడీ కార్మికులు, జర్నలిస్టులతో సహా ఇన్నేళ్లూ పోరాడి సాధించుకున్న భద్రతను ఈ కోడ్స్ కారణంగా కోల్పోతున్నారు.

1996లో వచ్చిన బిల్డింగ్ వర్కర్స్ చట్టం ప్రకారం భవనాలు, ఇతర నిర్మాణాల యజమానుల నుంచి వసూలు చేసిన సెస్‌ను ఆ రంగాల కార్మికులకు ఖర్చు పెట్టాలి. కానీ, ఇప్పుడు వృత్తిపరమైన రంగాల చట్టాలన్నీ రద్దయిపోతాయి. యజమానుల నుంచి సెస్ వసూలు చేయకుండా వారికి భద్రత ఉండదు. దీనివల్ల కార్మికవర్గం తీవ్రంగా నష్టపోతుంది. కార్మికులు సమ్మె చేయకుండా అన్ని విధాల ప్రభుత్వానికి, యాజమాన్యాలకు పారిశ్రామిక సంబంధాల కోడ్ అవకాశం కల్పిస్తుంది. సమ్మె కార్మికుల హక్కు. కార్మికులు పోరాడకుండా ఏ హక్కులూ సాధించుకోలేం. కానీ పారిశ్రామిక సంబంధాల కోడ్‌లో పేర్కొన్న దాని ప్రకారం కార్మికులు సమ్మె చేస్తే – ఒక రోజు సమ్మెకు 8 రోజుల జీతం కట్ అవుతుంది. యూనియన్ నాయకులను జైల్లో పెట్టవచ్చు. యూనియన్ గుర్తింపును, రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయవచ్చు. అంటే రానున్న కాలంలో పోరాటాలను అణచాలనే పాలకవర్గాల కుట్రలో భాగమే లేబర్‌కోడ్స్ అమలు. "అతని కంటే ఘనుడు ఆచంట మల్లన్న" అన్నట్లు కేంద్ర ప్రభుత్వం లేబర్‌కోడ్‌లు అమల్లోకి రాకముందే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక కార్మిక చట్టాలను అమలు చేయడం లేదు. దీనినే దేశమంతా 'ఈజ్ ఆఫ్ డూయింగ్' బదులు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే నినాదంతో కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్నారు.

## మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ



**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలోని వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆర్థిక సహాయంతో చింతపల్లి గిరిజన ఉద్యోగుల సంఘం కమిటీ హాల్ లో కుట్టుమిషన్ల పంపిణీ జరిగింది . ఈ శిక్షణలో భాగంగా మహిళలకు కటింగ్, వివిధ మోడల్స్, డిజైన్ తయారీ, మరియు టైలరింగ్‌కు సంబంధించిన అన్ని రకాల కుట్టుపనులపై ప్రాథమిక మరియు ప్రగతిశీల శిక్షణా కార్యక్రమం లో నేర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ అనూష దేవి మాట్లాడుతూ వాసవ్య మహిళా మండలి మరియు ఉషా కంపెనీ కలిసి మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధికి గొప్ప సేవలు అందిస్తున్నారు. ఈ శిక్షణతో మహిళలు సంపాదించే ఆదాయం వారి పిల్లల చదువు పోషకాహారం మరియు కుటుంబ అవసరాలను తీర్చడంలో ఎంతో ఉపయోగపడుతుంది అని అన్నారు. తదుపరి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ టైలరింగ్ ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడం మాత్రమే కాకుండా, కుటుంబ అవసరాలను తీర్చడంలో, ఆరోగ్య పరిరక్షణలో, ఆర్థిక స్థిరత్వాన్ని పొందడంలో ఇది ఎంతో సహాయపడుతుంది" అని పేర్కొన్నారు.జెడ్పిటిసి బాలయ పడల్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాలను తర్వాత ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. సర్పంచ్ దురియ పుస్పలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కుట్టుమిషన్లను ఉపయోగించుకోవాలన్నారు. ఎంఈఓ 1 ప్రసాద్ రావు , ఎం ఈ ఓ 2 బొడం నాయుడు మాట్లాడుతూ ఇచ్చిన కుట్టుమిషన్స్ అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉషా ప్రోగ్రామ్ డైరెక్టర్ టి రాజుకుమర్ మాట్లాడుతూ ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి కృష్ణా ఎన్టీఆర్ గుంటూరు బాపట్ల, ప్రకాశం అనంతపురం శ్రీ సత్యసాయి జిల్లాల్లోని మహిళలకు ఈ శిక్షణ ఇవ్వబడిందని, ఇప్పుడు ఈ సేవలను అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లె మండలంలోని గ్రామ పంచాయతీ ప్రాంతాల మహిళలకు విస్తరించామని తెలిపారు. తదుపరి వాసవ్య మహిళ మండలి మరియు ఉష స్టేట్ కో ఆర్డినేటర్ కొన శివయ్య ఈ 9 రోజుల శిక్షణ కార్యక్రమం లో టైలారింగ్ తో పాటుగా ఆరోగ్యంపై అవగాహన, సీజనల్ వ్యాధుల గురించి వైరస్ మరియు బ్యాక్టీరియా వ్యాధుల గురించి మరియు టైలేరింగ్ కి సంబడించిన వ్యాపార మెలుకువలు అవగాహన కపించటం జరిగింది మరియు వచ్చిన అదాయని కొంత కుటంబానికి మరియు కొంత బ్యాంక్ లో నిల్వ చేయాలని కోరారు. అనంతరం 1. కుట్టుమిషన్లు 2. దర్జీ సంబంధిత పుస్తకాలు 3. సైన్ బోర్డులు 4. శిక్షణా సర్టిఫికెట్లు శిక్షణ అనంతరం మహిళలకు ఉచితంగా అందజేశారు.




## బీసీసీఐదే తుది నిర్ణయం..
## కోచ్ పదవిపై గంభీర్ కీలక వ్యాఖ్యలు




గువాహటి టెస్టులో టీమిండియా 408 పరుగుల భారీ తేడాతో ఘోర పరాజయాన్ని చవి చూసింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులోనూ 30 పరుగుల తేడాతో భారత్ ఓడింది. దీంతో 2–0 తేడాతో సౌతాఫ్రికా చేతిలో క్లీన్ స్వీప్ అయింది. సఫారీ సేన దాదాపు 25 ఏళ్ల తర్వాత భారత్‌పై భారత్‌లో టెస్ట్ సిరీస్ నెగ్గి చరిత్ర సృష్టించింది. కోల్‌కతా టెస్టు తర్వాత నుంచే టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. కోచ్‌గా తాను పనికి రాడంటూ వస్తున్న విమర్శలపై స్పందించాడు. 'కోచ్‌గా మీ భవిష్యత్తు ఏంటి' అని మ్యాచ్ ఓటమి అనంతరం విలేకరులు అడిగిన ప్రశ్నకు గంభీర్ స్పందించాడు. 'నా కోచ్ పదవిపై బీసీసీఐదే తుది నిర్ణయం. నేను ఇక్కడ కొనసాగాలా? లేదా? నేను ఈ పదవికి అర్హుడినా? కాదా? వంటి ప్రశ్నలపై బీసీసీఐ నిర్ణయం తీసుకుంటుంది. ఇక్కడ దేశమే ప్రధానం.. నేను కాదు. భారత క్రికెట్ ప్రపంచ వేదికలపైనే కాదు స్వదేశంలోనూ గెలవడమే ముఖ్యం. గెలుపు విషయానికే వస్తే.. ఇటీవల ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్‌ను టీమిండియా సమం చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ కూడా గెలిచింది. అప్పుడు కూడా నేనే కోచ్‌గా ఉన్నా. టెస్టు క్రికెట్‌లో వైఫల్యం ఆటగాళ్లనో, లేదా ఏ ఒక్కరినో నిందించలేరు. ఓటమికి అందరూ బాధ్యత వహించాల్సిందే. సుదీర్ఘ ఫార్మాట్‌లో రాణించాలంటే సమష్టి కృషి అవసరం' అని గంభీర్ పేర్కొన్నాడు.

# టీమిండియా ఘోర ఓటమి

## సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన సౌతాఫ్రికా




స్వదేశంలో సౌతాఫ్రికాతో రెండు మ్యాచ్ సిరీస్‌లో భారత్ ఘోర ఓటమి మూటగట్టుకుంది. రెండు టెస్టుల్లోనూ ఓడిపోయి క్వీన్‌స్వీప్ అయ్యింది. గువాహటి వేదికగా జరిగిన రెండో టెస్టులో ఏకంగా 408 పరుగుల తేడాతో ఓడి, భారత టెస్టు చరిత్రలో అతిపెద్ద ఓటమిగా చెత్త రికార్డు నమోదు చేసింది. దీంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్? పాయింట్ల పట్టికలో భారత్ ఒక స్థానం దిగజారింది. తాజా సిరీస్‌లో రెండు ఓటములతో భారత్, పాకిస్థాన్ కంటే కిందకు దిగజారింది. ఈ మ్యాచ్‌తో సహా ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో భారత్ ఇప్పటిదాకా తొమ్మిది టెస్టులు ఆడింది. ఈ తొమ్మిదిలో నాలుగు టెస్టుల్లోనే టీమ్‌ఇండియా విజయం సాధించింది. నాలుగు మ్యాచ్‌ల్లో ఓడగా, ఇంకో టెస్టును డ్రా చేసుకుంది. దీంతో 48.15 పాయింట్ పర్సెంటేజీతో భారత్ ఐదో స్థానానికి పడిపోయింది.

మరోవైపు, భారత్ ఓటమి వల్ల పాకిస్థాన్‌కు మేలు జరిగింది. పాక్ ఇప్పటిదాకా రెండు టెస్టులు ఆడగా, అందులో ఒకదాంట్లో విజయం సాధించింది. మరొక టెస్టులో ఓడిపోయింది. దీంతో 50 శాతం పాయింట్ పర్సెంటేజీతో నాలుగో స్థానానికి ఎగబాకింది. ఈ మ్యాచ్?కు ముందు పాక్ ఐదో స్థానంలో ఉంది. అయితే సౌతాఫ్రికాపై భారత్? ఓటమితో, పాక్ 1 స్థానం మెరుగుపడింది. కాగా, 2027 డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. ఆసీస్ ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్?లు ఆడగా, అన్నింట్లోనూ నెగ్గింది. దీంతో 100 శాతం పాయింట్ పర్సెంటేజీతో అగ్రస్థానంలో ఉంది. ఇక డిఫెండింగ్ ఛాంపియన్ సౌతాఫ్రికా కూడా మెరుగైన స్థానంలోనే ఉంది. ఈ సైకిల్?లో 4 టెస్టులు ఆడిన సౌతాఫ్రితా మూడు విజయాలు నమోదు చేసింది.

అందులో తాజా సిరీస్?లో భారత్‌పైనే రెండు విజయాలు ఉండడం విశేషం. దీంతో నాలుగింట మూడు విజయాలతో సౌతాఫ్రికా 75 శాతం పాయింట్ పర్సెంటేజీతో రెండో పొజిషన్?లో కొనసాగుతోంది. శ్రీలంక రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లో 1 విజయంతో 66.67 పాయింట్ పర్సెంటేజీతో మూడో ప్లేస్?లో ఉంది.




## 'ది రాజా సాబ్' చిత్రంతో నాది మంచి ప్రాధాన్యమున్న పాత్ర
# మాళవిక మోహనన్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్'. ఈ సినిమాతో మలయాళీ ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ తెలుగు తెరకు కథానాయికగా పరిచయం కానున్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ఈ చిత్రంలో తన పాత్ర గురించి ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. సాధారణంగా స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు పెద్దగా ప్రాధాన్యం ఉండదనే అభిప్రాయం ఉందని, తాను కూడా మొదట అలాగే అనుకున్నానని ఆమె తెలిపారు.

"ది రాజా సాబ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించబోతున్నాను. స్టార్ హీరో సినిమాలో అవకాశం అనగానే, రెండు పాటలు, నాలుగైదు సన్నివేశాలకే పరిమితం అనుకున్నాను. కానీ ఆ విషయంలో నేను చాలా అదృష్టవంతురాలిని. ఈ సినిమాలో నాకు మంచి ప్రాధాన్యమున్న పాత్ర లభించింది. ఒక కథానాయికకు, అది కూడా తొలి తెలుగు సినిమాలోనే ఇంత మంచి పాత్ర దొరకడం నిజంగా గొప్ప విషయం" అని మాళవిక వివరించారు.

ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని, దీని కోసం తాను ఎంతగానో ఎదురుచూస్తు న్నానని ఆమె అన్నారు. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ చిత్రంలో మాళవికతో పాటు నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కూడా ఇతర కథానాయికలుగా నటిస్తున్నారు. ప్రభాస్, మాళవిక మధ్య రొమాంటిక్ సన్నివేశాలతో పాటు కొన్ని భయానక అంశాలు కూడా ఉన్నట్లు సమాచారం.

## ఈనెల 28న 'అఖండ' ప్రీ-రిలీజ్ ఈవెంట్



నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ 2' చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'అఖండ'కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమా విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో, చిత్రబృందం ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా, సినిమా గ్రాండ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు సంబంధించిన తేదీని, వేదికను అధికారికంగా ప్రకటించింది.

ఈనెల 28వ తేదీన హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, కైత్లాపూర్ గ్రౌండ్స్‌లో ఈ వేడుకను అట్టహాసంగా నిర్వహించనున్నారు. ఆ రోజు సాయంత్రం 5 గంటలకు ఈ ఈవెంట్ ప్రారంభం కానుంది. బాలయ్య, బోయపాటి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ఈ వేడుకపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

ఇప్పటికే విడుదలైన 'అఖండ 2' ఫస్ట్ లుక్, పాటలు, ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ముఖ్యంగా, 'అఖండ' చిత్రం ఉత్తరాదిలోనూ మంచి విజయం సాధించడంతో, ఈ సీక్వెల్‌పై హిందీ రాష్ట్రాల్లో సైతం భారీ అంచనాలు ఏర్పడ్డాయి. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం 'తాండవం' అనే ట్యాగ్‌లైన్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది.

అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.




## 'వారణాశి'లో మహేశ్, రాజమౌళికి 'జీరో' రెమ్యునరేషన్?
# లాభాల్లో 30 నుంచి 40 శాతం వాటా?




సూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబోలో వస్తోంది వారణాశి. ప్రపంచం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం ఇది. ఇటీవల రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన 'గ్లోబ్? ట్రాటర్' ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ వేడుకలో విడుదల చేసిన 'వారణాసి' టైటిల్ టీజర్, అందులోని విజువల్స్ చూసి ఫ్యాన్స్ పూనకాలతో ఊగిపోయారు. అయితే ఈ సినిమా క్వాలిటీ ఎంత గొప్పగా ఉందో దీని బడ్జెట్, స్టార్ల పారితోషికాలు కూడా అంతే ఎక్కువగా ఉండవచ్చన్న బజ్? సోషల్? మీడియాలో హైప్?ను పెంచేసింది. రూ.1300 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ సినిమా లెక్కలు చూస్తే మతిపోవాల్సిందే అంటూ కామెంట్స్? వైరల్?గా మారుతున్నాయి. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ వేదికగా నిర్వహించిన 'గ్లోబ్? ట్రాటర్' ఈవెంట్‌లో ఈ సినిమా టైటిల్‌ను 'వారణాసి'గా అధికారికంగా ప్రకటించారు. ఈ ఈవెంట్‌కు వచ్చిన రెస్పాన్స్ అద్భుతంగా ఉంది. టీజర్‌లో చూపించిన కాశీ, అంటార్కిటికా, కెన్యా విజువల్స్, త్రేతాయుగం నాటి సెటప్ చూసి ఆడియన్స్ థ్రిల్ అయ్యారు. రామాయణం స్ఫూర్తితో తీసిన ఒక సీన్ కోసమే 60 రోజులు కష్టపడ్డామని రాజమౌళి చెప్పడం సినిమా స్థాయిని పెంచేసింది. తప్పకుండా సినిమా అంచనాలకు తగ్గట్టుగా ఉంటుందని రాజమౌళి ఒక క్లారిటీ అయితే ఇచ్చేశారు.

ఈ సినిమా కోసం మహేశ్ బాబు, రాజమౌళి ముందుగా ఒక్క రూపాయి కూడా పారితోషికం తీసుకోవడం లేదట. బదులుగా, లాభాల్లో వాటా పద్ధతిలో భారీ ఒప్పందం కుదుర్చుకున్నారు. మహేశ్ బాబుకు లాభాల్లో ఏకంగా 40 శాతం వాటా దక్కనుండగా, రాజమౌళికి 30 నుంచి 40 శాతం వరకు షేర్ ఉంటుందట. సినిమా బిజినెస్ వేల కోట్ల రూపాయల్లో ఉంటుంది కాబట్టి, వారి వాటా కూడా రికార్డు స్థాయిలోనే ఉండబోతోంది. గతంలో కూడా ఈ ఇద్దరు వారి సినిమాలకు అలాగే తీసుకున్నారు. ఇక బిజినెస్ బట్టి వీరి ఆదాయం ఊహించని రేంజ్‌లోనే ఉంటుందని చెప్పవచ్చు.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**